


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 114 | శుక్రవారం 24 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


## ఏపీ హైకోర్టుకు తొలి మహిళా సీజే..



Justice Lisa Gill

## 2029 నుంచే మహిళా బిల్లు



**అమలుకు ప్రధాని మోడీ చర్యలు**

**అడ్డుకున్న విపక్షాలను మహిళలు నిలదీయాలి**

**కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**

మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను 2029 ఎన్నికల నుంచే అమలు చేసేలా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. 25 ఏళ్లుగా ఈ బిల్లును అడ్డుకున్న విపక్షాలు మరోసారి ఆటంకపరుస్తున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాల్లో 'నారీ శక్తి వందన్ అధినియం' ఒకటని అన్నారు. విజయవాడలో ఆయన మీడియా సమావేశంలో

- రాంబిల్లిలో రూ.5,400 కోట్ల రెన్యూ ఎనర్జీ ప్లాంట్లకు భూమిపూజ
- అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా మారుస్తామన్న సీఎం
- విద్యుత్ ఛార్జీలు పెంచబోమని స్పష్టం చేసిన ప్రభుత్వం
- నాడు కూల్చివేతలు అంటూ గత ప్రభుత్వంపై విమర్శలు

# కిల్లర్ పార్టీతో జాగ్రత్త..

## శుభ దినాల్లో కూడా తప్పుడు పనులు చేస్తారు:



అనకాపల్లిలో వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఒక పార్టీ నేరాలు, ఘోరాలు చేస్తూ అరాచకాలకు పాల్పడుతోందని, అలాంటి కిల్లర్ పార్టీ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మంచి కార్యక్రమాలు, శుభ దినాల్లో కూడా ఇలాంటి దుర్మార్గులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, వారి గురించి ప్రజలను అప్రమత్తం చేయాల్సి వస్తోందని ఆయన అన్నారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో గురువారం రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థకు చెందిన

## ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**అదుపుతప్పి ముందున్న వాహనాలను ఢీకొన్న ట్రక్కు**

**వాహనాలు ఢీకొనడంతో మంటలు చెలరేగి**

**11మంది సజీవ దహనం**

లక్నో,ఏప్రిల్23 నందిపత్రిక

ఉత్తర్‌ప్రదేశ్ లో ఘోర ప్రమాదం జరిగింది. ఒక ట్రక్కు అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టడంతో 11 మంది సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లసోడా ప్రాంతం వైపు వెళుతున్న ఓ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అది అదుపుతప్పి ముందువెళుతున్న కారును, కంటైనర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో కంటైనర్ దానిముందు ప్రయాణికులతో వెళుతున్న ఓ బొలేరును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో బొలేరోలోని 11 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకొని సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నారు.



## రెవెన్యూ కార్యాలయ భవనం ఎప్పటికి పూర్తయ్యేనో?

**ఎనిమిదేళ్ల క్రితం టీడీపీ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు**

**వైసీపీ ప్రభుత్వం వచ్చాక పనులు నిలిపివేత**

**ప్రస్తుతం శిథిల భవనంలో కొనసాగుతున్న కార్యాలయం**

**ఉద్యోగులకు తప్పని అవస్థలు**

మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం నూతన భవన నిర్మాణం పునాదులకే పరిమితమైంది. ఎనిమిదేళ్లుగా అదే స్థితిలో దర్శనమిస్తోంది. ప్రస్తుతం శిథిల భవనంలో రెవెన్యూ కార్యాలయం కొనసాగుతుండడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షమొస్తే శ్లాబ్ నుంచి నీరు కారిపోతుండడంతో ఫైళ్లు భద్రపరచుకోలేక అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలో నూతన రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.70లక్షలు మంజూరుచేసింది. నిర్మాణ బాధ్యతలు పొందిన కాంట్రాక్టర్ పునాదుల వరకు

## ఆర్టీసీ సమ్మె..

**నర్సంపేటలో నిప్పంటించుకున్న బస్సు డ్రైవర్**



- రెండో రోజుకు చేరుకున్న ఆర్టీసీ సమ్మె
- నర్సంపేట డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శంకర్ గౌడ్
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం లేదంటూ నిప్పంటించుకున్న డ్రైవర్

## బెంగాల్లో ఇక అధికారం బిజెపిదే





**చొరబాట్లను పూర్తిగా నిరోధిస్తాం**

**ఎన్నికల ప్రచారంలో**

**అమిత్ షా కీలక వ్యాఖ్యలు**

పశ్చిమ బెంగాల్‌లో ఈసారి అధికారం భాజపాదేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పోలింగ్ ముగుస్తున్న తరుణంలో బెంగాల్‌లో తాము పూర్తి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని వ్యాఖ్యానించారు.

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

**మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం**

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడం విశేషం**

**నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ**



బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు.

## హంతకులను వైసీపీ ప్రోత్సహిస్తోంది



# ఆర్టీసీ సమ్మె...

## నర్సంపేటలో నిప్పంటించుకున్న బస్సు డ్రైవర్

ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించడం లేదంటూ ఒక కార్మికుడు ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేడు రెండవ రోజుకు చేరుకుంది. పలుచోట్ల ఉద్యోగులు నిరసన తెలుపుతున్నారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న కోలా శంకర్ గౌడ్ ఒంటిపై తన శరీరానికి నిప్పంటించుకున్నాడు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వంలో విలీనం చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ, బస్టాండ్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని వరంగల్‌లోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

# రెవెన్యూ కార్యాలయ భవనం ఎప్పటికి పూర్తయ్యేనో?

నిర్మించారు. ఆ తరువాత ఎన్నికలు జరిగి వైసీపీ అధికారంలో రావడంతో ఆ పనులను నిలిపివేసింది. కాంట్రాక్టర్ చేపట్టిన పనులకు బిల్లులు కూడా చెల్లించలేదు. బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ పలుమార్లు అధికారులకు వేడుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. అత్యాధునిక వసతులతో నిర్మించ తలపెట్టిన ఈ భవనం పూర్తయి ఉంటే ఉద్యోగుల కష్టాలు తీరేవి.

**వానొస్తే నరకమే..** ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయం శిథిల భవనంలో కొనసాగుతుండడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షమొస్తే శ్లాబ్ నుంచి నీరుకారిపోయి ఫైళ్లు సైతం తడిసిపోతున్నాయి. ఆర్ఐ, డీటీ, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు కూర్చునేందుకు ప్రత్యేక గదులు కూడా లేవు. ఇరుకైన కేవలం నాలుగు గదుల్లోనే ఉద్యోగులు సర్దుకుని సేవలందిస్తున్నారు. ఇరుకైన గదిలో వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో నూతన భవనం పూర్తవుతుందని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# హంతకులను వైసీపీ ప్రోత్సహిస్తోంది: మంత్రి సవిత

### సమాజం కోసం పనిచేసే నాయకులను టీడీపీ అందిస్తోందన్న సవిత

### వైసీపీ 'శవరాజకీయాలు' చేస్తోందని విమర్శ

### జగన్ నిర్ణయాల వల్ల బీసీలు, దళితులు నష్టపోతున్నారని వ్యాఖ్య

రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై మంత్రి సవిత మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ సమాజం కోసం పనిచేసే నాయకులను అందిస్తుంటే, వైసీపీ మాత్రం హంతకులను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. హత్యలు చేయడం, సాక్షులను బెదిరించడం, చివరికి న్యాయమూర్తులను కూడా లక్ష్యంగా చేసుకోవడం వైసీపీ అధినేత జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని ఆమె ఆరోపించారు. జగన్ బాటలోనే నడుస్తూ వైసీపీ నేతలు 'శవరాజకీయాలు' చేస్తున్నారని విరుచుకుపడ్డారు. దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి 'డోర్ డెలివరీ' చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు వంటి వారిని జగన్ వెనకేసుకురావడం ఆయన సైకోతనానికి పరాకాష్ఠ అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ఎక్కువగా నష్టపోతున్నది బీసీలు, దళితులేనని ఆమె పేర్కొన్నారు. గతంలో విచారణలో కొంత ఏమరపాటు ఉండి ఉండొచ్చేమో కానీ, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉందని, నిందితులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. బాబాయ్ గొడ్డలిపోటు వంటి సంఘటనలను గుర్తు చేస్తూ, చంపడం, రౌడీలను ప్రోత్సహించడమే ఆ పార్టీ అజెండా అని విమర్శించారు.

# ఏపీ హైకోర్టుకు తొలి మహిళా సీజే.. జస్టిస్ లిసా గిల్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు

### ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్

### జస్టిస్ లిసా గిల్‌కు శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

### ఇది చరిత్రాత్మక మైలురాయి అని అభివర్ణించిన ముఖ్యమంత్రి

### సివిల్, క్రిమినల్, రాజ్యాంగ చట్టాల్లో జస్టిస్ గిల్‌కు విశేష అనుభవం

### ఆమె పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షించిన చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ నియమితులయ్యారు. ఈ చరిత్రాత్మక నియామకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. జస్టిస్ లిసా గిల్‌కు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ నియామకం ఒక చరిత్రాత్మక మైలురాయి అని చంద్రబాబు అభివర్ణించారు. ఉన్నత న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. జస్టిస్ లిసా గిల్ తన సుదీర్ఘ న్యాయవాద వృత్తిలో విశిష్టమైన, ఆదర్శవంతమైన సేవలు అందించారని చంద్రబాబు కొనియాడారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ చట్టాలకు సంబంధించిన అనేక కేసులను ఆమె నైపుణ్యంగా వాదించారని గుర్తు చేశారు. న్యాయం పట్ల ఆమెకున్న నిబద్ధత ఎంతో గౌరవాన్ని సంపాదించిపెట్టిందని తెలిపారు. జస్టిస్ లిసా గిల్ తన పదవీకాలంలో విజయవంతం కావాలని, స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. వివేకం, చిత్తశుద్ధితో న్యాయాన్ని అందిస్తూ, చట్టబద్ధమైన పాలనను నిలబెడతారని తాను విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

# అనంతపురం హనీ ట్రాప్ కేసులో వైసీపీ నేత అరెస్ట్?

కలకలం రేపుతున్న అనంతపురంలో హనీట్రాప్ కేసు ఇప్పుడు రాజకీయ మలుపు తిరిగింది. అమాయకులను, ధనవంతులను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న ఈ అక్రమ వసూళ్ల దందాలో ఒక రాజకీయ నేత పేరు బయటకు రావడం జిల్లాలో సంచలనంగా మారింది. డబ్బున్న వారిని వల వేసి ట్రాప్ చేసి, లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ముఠా వెనుక వైసీపీకి చెందిన మాజీ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి కీలక సూత్రధారిగా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు, దర్యాప్తును మరింత వేగవంతం చేశారు. నిందితులతో నరేందర్ రెడ్డి నిరంతరం టచ్‌లో ఉన్నట్లు కాల్ డేటా, వాయిస్ రికార్డుల ద్వారా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో ఆయనను అదుపులోకి తీసుకుని రహస్యంగా విచారిస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో 'కింగ్' గా పిలవబడే రంగమ్మ నాయుడు (చిన్ని నాయుడమ్మ), రాజేశ్ తో పాటు జయలక్ష్మి, మల్లేశ్వరి, అనంత కుమారి అనే ముగ్గురు మహిళలను పోలీసులు ఇప్పటికే జైలుకు పంపారు.



ఉదయ్ భాస్కర్ అనే వ్యక్తి ఫిర్యాదుతో ఈ మొత్తం భాగోతం బట్టబయలైంది. ఈ ముఠా ఇప్పటివరకు పలువురు ప్రముఖులను బ్లాక్‌మెయిల్ చేసి లక్షలాది రూపాయలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. నిందితుల నుంచి రూ.13 లక్షల నగదుతో పాటు ప్రామిసరీ నోట్లు, కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నరేందర్ రెడ్డి పాత్రపై పూర్తి క్లారిటీ వచ్చిన తర్వాత, రేపు ఆయనను మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ద్రోహానికి మరో పేరు కాంగ్రెస్

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఒక సందర్భంలో ఇలా అన్నారు. "చరిత్రలో అరుదుగా వచ్చే కీలక రాజ్యాంగ మలుపును మనం సద్వినియోగం చేసుకుంటామా? లేదా జర్మన్ తత్త్వవేత్త హేగెల్ హెచ్చరించినట్టు పాఠాలు నేర్చుకోకుండా మళ్లీ మళ్లీ వదిలేస్తామా?" నెహ్రూ వారసత్వం గురించి ఘనంగా చెప్పుకొనే కాంగ్రెస్, కనీసం ఆయన మాటలను కూడా అర్థం చేసుకోలేని దుస్థితిలో ఉంది. ఇటీవల మోదీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన చరిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి చరిత్ర నుంచి తాము పాఠాలు నేర్చుకోమని చెప్పకనే చెప్పింది. దేశహితం కన్నా దిగజారుడు రాజకీయాలే ప్రధానం అనుకొని నాలుగు విధాలుగా దేశాన్ని నష్టపర్చింది. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అడ్డుకొని నారీ లోకానికి తీరని అన్యాయం చేయడమే కాకుండా, డీలిమిటేషన్‌ను వ్యతిరేకించి దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీసింది, చట్టసభల్లో ఎస్సీఎస్టీల అవకాశాలకూ గండికొట్టింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న పార్టీ తమ అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నించడం సహజం. దేశానికే తొలి ప్రాధాన్యం విధానానికి పెద్దపీట వేస్తున్న మోదీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి భారతదేశ సమగ్రత కాపాడేందుకు, ఎస్సీఎస్టీ వర్గాలతో పాటు మహిళల ప్రాతినిధ్యం పెంచేందుకు డీలిమిటేషన్ చట్టంతో ఒక చరిత్రాత్మక మార్పునకు శ్రీకారం చుడితే, దానిని కాంగ్రెస్ కుట్రపూరితంగా అడ్డుకొని పైశాచిక ఆనందం పొందుతోంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం, ఒక రాష్ట్రంలో ఎన్ని లోక్‌సభ నియోజకవర్గాలు ఉండాలనే దానికి జనాభాను ప్రాతిపదికగా తీసుకోవాలి. ఈ ప్రాతిపదిక దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉండాలి. 1971లో 42వ రాజ్యాంగ సవరణ ప్రకారం.. దేశంలో లోక్‌సభ నియోజకవర్గాలు 550 దాటకూడదని, ఇందులో రాష్ట్రాలకు 530, కేంద్రపాలిత ప్రాంతాలకు 20 అని నిర్ణయించారు. చివరకు 543 సీట్లకు ఖరారు చేశారు. తదనంతరం దేశం జనాభా నియంత్రణకు అధిక ప్రాధాన్యమిచ్చింది. ఇందులో రాష్ట్రాల మధ్య తీవ్రమైన వ్యత్యాసాలున్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను మెరుగ్గా అమలు చేశాయి. అయితే, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే, జనాభా నియంత్రణను పక్కాగా అమలు చేసిన రాష్ట్రాలు నష్టపోతాయని భావించి, 25 ఏళ్ల వరకు ఒకసారి, దానిని మరో 25 ఏళ్లకు పొడిగిస్తూ మరోసారి, మొత్తం 50 ఏళ్ల వరకు నియోజకవర్గాల సంఖ్యను స్థిరపరిచారు. 1971లో దాదాపు 55 కోట్లుగా ఉన్న భారతదేశ జనాభా.. ఇప్పుడు 145 కోట్లు దాటింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజనతో వాటి సంఖ్యను పెంచాల్సిన అనివార్య పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో సమాఖ్య స్ఫూర్తి, సమన్యాయానికి పెద్దపీట వేస్తూ, దూరదృష్టితో అన్ని రాష్ట్రాలకూ సమ ప్రయోజనం చేకూరేలా మోదీ ప్రభుత్వం 50శాతం పెంపు ప్రతిపాదన తీసుకొచ్చింది. దీనిని అర్థం చేసుకోలేని కాంగ్రెస్, కేవలం ప్రధాని మోదీపైన, బీజేపీపై అక్కసుతో గుడ్డిగా వ్యతిరేకించి, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఒక నియోజకవర్గంలో సగటున 1415 లక్షల జనాభా ఉంది. అదే బిహార్, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో సగటున 2025 లక్షల జనాభా ఉంది. ఆర్టికల్ 81 ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాల నియోజకవర్గాల పునర్విభజనకు ఒకే జనాభా ప్రాతిపదిక ఉండాలి. 2011 జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల వాటా 132 నుంచి 110120కు తగ్గుతుంది, అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాల వాటా 216 నుంచి 240250కు పెరుగుతుంది. 2026 జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే బీజేపీకి బలమున్నదని చెప్పే హిందీ రాష్ట్రాల్లోనే నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుంది. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌ను తీసుకుంటే ప్రస్తుతం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. అదే 2011 జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేపడితే యూపీలో వాటి సంఖ్య 132కు పెరుగుతుంది. అదే తమిళనాడును తీసుకుంటే ప్రస్తుతం ఉన్న 39 స్థానాల నుంచి 35కు పడిపోతాయి. మోదీ ప్రభుత్వం ప్రతిపాదించిన 50శాతం పెంపు ప్రకారం యూపీ సీట్లు 80 నుంచి 120, తమిళనాడు సీట్లు 39 నుంచి 59కి పెరుగుతాయి. అప్పుడు అన్ని రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుతుంది. ఒకవిధంగా తమ జనాభాకు తగ్గ ప్రాతినిధ్యం లేదని ఉత్తరాది రాష్ట్రాలే 50శాతం పెంపు ప్రతిపాదనను వ్యతిరేకించాలి, కానీ తర్కం లేని కాంగ్రెస్, దక్షిణాది రాష్ట్రాలకు ద్రోహం చేసింది. దాదాపు 50 ఏళ్లుగా నలుగుతున్న మహిళా రిజర్వేషన్లను సాకారం చేస్తూ మోదీ ప్రభుత్వం నారీశక్తి వందన్ అధినియం, 2023 చట్టాన్ని తీసుకొచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం మహిళలకు లోక్‌సభలో, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33శాతం రిజర్వేషన్ అమల్లోకి వస్తుంది. అయితే, ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు జనగణనలో కులగణన కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ అంతా పూర్తయి, నియోజకవర్గాల పునర్విభజన జరిగి, 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమల్లోకి రావడం జాప్యమయ్యే అవకాశం ఉంది. రానున్న 2029 ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న సత్సంకల్పంతో మోదీ ప్రభుత్వం 131 రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. లోక్‌సభ స్థానాలను పెంచుతూ, నియోజకవర్గాల పునర్విభజన నిబంధనలను సవరించడం ఈ బిల్లు ఉద్దేశ్యం. రాజ్యాంగ సవరణ కాబట్టి... బిల్లు పాస్ కావడానికి 2/3 వంతుల మెజారిటీ అవసరమైన నేపథ్యంలో మహిళలు అధికార స్థానంలో ఉండడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ ఈ బిల్లు వీగిపోయేలా చేసింది. ప్రస్తుతం లోక్‌సభలో 74 మంది ఎంపీలతో మహిళల ప్రాతినిధ్యం 14 శాతానికే పరిమితమైంది. ఈ బిల్లు పాస్ అయివుంటే, లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 850కు పెరిగి, అందులో 33శాతం రిజర్వేషన్లు అమలై 280 స్థానాలను మహిళలకు కేటాయిస్తే, వీరికి ప్రస్తుతం జనరల్ స్థానాల్లో గెలిచిన 14 శాతాన్ని కలుపుకొంటే, 350కి పైగా సీట్లతో మహిళా సభ్యుల సంఖ్య దాదాపు 47శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. లోక్‌సభ మాత్రమే కాదు, రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ మహిళలకు రిజర్వేషన్లు అమలై, దేశంలో మహిళా ఎమ్మెల్యేల సంఖ్య గణనీయంగా పెరిగేది. అంతేకాదు, ప్రస్తుతం లోక్‌సభలో 84 ఎస్సీ స్థానాలు, 47 ఎస్టీ స్థానాలున్నాయి. నియోజకవర్గాల సంఖ్య 850కు పెరిగితే ఎస్సీ స్థానాలు 132, ఎస్టీ స్థానాలు 72కు మారేవి. రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ ఎస్సీఎస్టీ నియోజకవర్గాల సంఖ్య పెరిగి వారి ప్రాతినిధ్యం పెరుగుతుంది. ప్రజలను తప్పుదోవ పట్టించిన కాంగ్రెస్, నిర్హేతుక కారణాలతో మహిళల ప్రయోజనాలను కాలరాయడమే కాదు, ఎస్సీఎస్టీల అవకాశాలనూ దెబ్బతీసింది. ప్రధాని మోదీని, బీజేపీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలన్న ఏకైక లక్ష్యం పెట్టుకున్న కాంగ్రెస్, దక్షిణ భారత మహిళల, ఎస్సీఎస్టీల ప్రయోజనాలను తాకట్టుపెడుతోంది. ప్రజోపయోగ విధానాలనూ వ్యతిరేకిస్తే, ఇప్పటికే మూడు పర్యాయాలు అధికారానికి దూరమైన కాంగ్రెస్, మరో 30 పర్యాయాలైనా అధికారంలోకి రావడం కల్ల!

# ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు కారిడార్

ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వరకు నిర్మించతలపెట్టిన 7.1 కి.మీ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గురువారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సుదీర్ఘంగా సుమారు 4గంటల పాటు జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు,ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్,చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద మోహన్,ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిత్యం యాక్సిడెంట్స్ జరిగే ఈ ప్రాంతంలో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సంకల్పించిందని మంత్రి అన్నారు. సుమారు 941 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్ట్ లో రాష్ట్ర వాటాగా 200కోట్లు ఇచ్చేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. నాగపూర్ తర్వాత ఇండియాలో చేపట్టే రెండో పెద్ద ప్రాజెక్ట్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఎల్బీనగర్,హయత్ నగర్ ప్రాంతాల్లోని 54 కాలనీల్లో నివసించే సుమారు 20లక్షల మంది ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని,హైదరాబాద్ – విజయవాడ దారిలో రాకపోకలు సాగించే లక్షల మంది 15నిమిషాల్లోపే సిటీ క్రాస్ చేస్తారని అన్నారు. ఎన్‌హెచ్ 65 రూట్ లో ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు విపరీతమైన రద్దీ ఏర్పడి,రోడ్ క్రాస్ చేసేటప్పుడు నిత్యం యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే సమీప కాలనీల్లో నివసించే ప్రజలు కింద సర్వీస్ రోడ్డు ద్వారా సులువుగా రోడ్డు దాటవచ్చు అని,ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయని చెప్పారు. దీనికి వీలైనంత త్వరగా సాంక్షన్స్ చేసుకొని,టెండర్ పక్రియ పూర్తి చేసేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు వార్షిక ప్రణాళికలో ఇప్పటికే పొందుపర్చామని కృష్ణ ప్రసాద్ తెలిపారు. కింద సర్వీస్ రోడ్డు, మధ్యలో జాతీయ రహదారి,పైన మెట్రో రైలు నిర్మాణం నేపథ్యంలో సాంకేతికంగా పిల్లర్ ఫౌండేషన్,స్ట్రక్చర్స్, మెట్రో స్టేషన్స్ వంటి అంశాలపై చర్చించారు. పూర్తి నాణ్యతతో బలమైన పిల్లర్లు, రెగ్యులర్ ఎలివేటెడ్ కారిడార్ కంటే పటిష్టంగా,వెడల్పుగా డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్లు నిర్మించాలని ఈ సందర్భంగా చర్చించారు.

# కిల్లర్ పార్టీతో జాగ్రత్త...

రెండు ప్లాంట్లకు భూమిపూజ చేసినఅనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన గత ప్రభుత్వ తీరును, ప్రతిపక్ష నేతల వైఖరిని తీవ్రంగా ఎండగట్టారు.

**హత్యలు చేసే కిల్లర్ పార్టీ అది** "డబ్బు కోసం, ఆస్తుల కోసం సొంత మనుషుల్ని సైతం కడతేర్చే కిల్లర్ పార్టీ అది. వివేకా హత్య తరహాలోనే కడపలో దస్తగిరి అనే వ్యక్తిని హత్య చేశారు. జగన్ మోహన్ రెడ్డి మేనమామకు ప్రధాన అనుచరుడు, ఆస్తుల కోసం పెద్ద దస్తగిరిని చంపేశాడు. డ్రైవర్‌ను హత్యచేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని ఎమ్మెల్సీగా చేశారు. ఇప్పుడు అతనే సాక్షుల్ని బెదిరించే స్థాయికి వచ్చాడు. ఇలాంటి మోసగాళ్లపై మేం నిరంతరం కన్నేసి ఉంచుతాం. అధికారంలోకి వస్తే నరికేస్తాం, చంపేస్తాం, పెట్టుబడి దారులను తరిమేస్తాం అని బెదిరించే పార్టీలు మనకెందుకు? రాష్ట్రంలో మంచి జరుగుతుంటే ఆ కిల్లర్ పార్టీకి ఫ్రస్ట్రేషన్ పెరిగిపోతోంది. నాడు ఉత్తరాంధ్రలో ప్రొక్లయినర్లతో కూల్చివేతలు జరిగేవి. నేడు అవే ప్రొక్లయినర్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ప్రకృతి వనరులు దోచిన పాలకులకు, వాటిని సంపదగా మార్చే ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు గమనించాలి" అని చంద్రబాబు అన్నారు.

**ఉత్తరాంధ్రలో ఇక ప్రతిరోజూ పెట్టుబడుల పండుగే!** అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం జెడ్ చింతువలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఏర్పాటు చేస్తున్న రెండు ప్లాంట్లకు సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. రూ.4,200 కోట్లతో 6.5 గిగావాట్ల సోలార్ ఇంగాట్–వేఫర్ తయారీ యూనిట్, రూ.1200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 2,100 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "ఉత్తరాంధ్రలో ప్రతిరోజూ పెట్టుబడుల పండుగే. అనకాపల్లి జిల్లా పెట్టుబడులతో అభివృద్ధిని ఆకర్షిస్తోంది. విశాఖ సమీపంలోని అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా తయారవుతుంది. ఎన్డీఏ బ్రాండ్‌తో ఏపీలో తిరిగి విశ్వాసం వచ్చింది. పారిశ్రామిక వేత్తలకు భరోసా కలిగింది. ఈ నెల 28న 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయబోతున్నాం," అని వెల్లడించారు.

**రెన్యూవబుల్ ఎనర్జీతో జాతి నిర్మాణం** రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించడమే కాకుండా, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తితో జాతి నిర్మాణానికి పాటుపడుతున్నామని చంద్రబాబు తెలిపారు. "ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంటే, ఇప్పటికే 90 గిగావాట్ల పనులు ప్రారంభమయ్యాయి. రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ రంగంలోకి వచ్చాయి. భవిష్యత్తులో ఆర్టీసీ బస్సులన్నీ ఈవీ బస్సులే ఉంటాయి. 40 లక్షల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తి అంటే జాతి నిర్మాణమే" అని సీఎం వివరించారు.

**గత ప్రభుత్వ తప్పులను సరి చేస్తున్నాం** గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పూర్తిగా ధ్వంసం చేసిందని, ఆ తప్పులను తాము సరిదిద్దుతున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. "2019–24 మధ్య పీపీఏలు రద్దు చేసి, అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి వ్యవస్థను నాశనం చేశారు. ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపారు. మేము చరిత్రలో తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేశాం. రూ.15,795 కోట్ల ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని మరోసారి స్పష్టం చేస్తున్నా" అని అన్నారు.

**అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధియే లక్ష్యం** రాజధాని అమరావతి నిర్మాణంతో రాష్ట్ర దశ, దిశ మారుతుందని, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం పునరుద్ఘాటించారు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లుగా రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధించి, 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# 2029 నుంచే మహిళా బిల్లు

మాట్లాడారు. మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని ముందుకు తీసుకొచ్చామని చెప్పారు. మూడు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ ఉండాలని అంటూనే.. 2014కి ముందు ఉన్న ప్రభుత్వాలు దీనిని అమలు చేయకుండా సాకులు చెప్పాయని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలతో చర్చించి, అత్యధిక మెజారిటీతో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు పార్లమెంట్‌కు విచ్చేసి గ్యాలరీలో కూర్చుని ఎదురు చూశారని తెలిపారు. 84 ఓట్ల తేడాతో బిల్లును కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు, ఇతర ప్రతిపక్ష పార్టీలు కలిసి ఓడించాయని ఆరోపించారు. పెద్ద ఎత్తున మహిళా సాధికారత సాధించాలనే ఉద్దేశంతో బిల్లును ప్రవేశపెట్టామని.. బిల్లును వ్యతిరేకించిన పార్టీల వైఖరిని ఎండగట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 25 ఏళ్లుగా 33 శాతం పదవులను మహిళలకు కేటాయించిన పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కొన్ని పార్టీలు ప్రచారం చేసి బిల్లును తాత్కాలికంగా ఓడించాయని కేంద్ర మంత్రి విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రధాని మోదీ నాయకత్వం లో ఎన్డీయే ప్రభుత్వం ఈ బిల్లును ముందుకు తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. లోక్‌సభ స్థానాల పెంపుతో దక్షిణాది రాష్ట్రాల వాటా పెరుగుతుందని తెలిపారు. పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇదే విషయాన్ని వెల్లడించినప్పటికీ ప్రతిపక్షాలు అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. మహిళల్లో రాజకీయ చైతన్యం రావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ నిర్ణయాల్లో మహిళలు భాగస్వామ్యం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని పార్టీలలో కుటుంబ సభ్యులకే ప్రాధాన్యం ఇస్తూ.. సాధారణ మహిళలకు అవకాశాలు ఇవ్వడంలేదని ఆరోపించారు. 2029 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు జరిగేలా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అందరం కలిసి నడుద్దామని భూపతిరాజు శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఇటీవల మహిళా బిల్లును అడ్డుకున్నాయని, కానీ.. మహిళా హక్కులను అవి కాలరాయలేవని శ్రీనివాసవర్మ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగు తుందంటూ విపక్షాలు ఇటీవల పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకోవడాన్ని ఖండించారు. రానున్న రోజుల్లో ప్రధాని మోదీ హయాంలోనే మరోసారి బిల్లును ప్రవేశపెట్టి మహిళలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. 2029 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలనే సదుద్దేశంతో ఇటీవల బిల్లు ప్రవేశపెట్టాం. కానీ.. పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రతిపక్షాలు కుట్రపూరితంగా వ్యతిరేకించాయి. ఈ పార్టీల నిజ స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పేలా.. ముఖ్యంగా మహిళా లోకానికి తెలిసేలా దేశవ్యాప్తంగా జన ఆక్రోశ ర్యాలీలు, సభలు నిర్వహించనున్నాం. మహిళా రిజర్వేషన్ విషయంలో ఎన్డీయే కూటమికి చిత్తశుద్ధి ఉందని తెలిపారు.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

మంటలను అదుపులోకి తీసుకొచ్చి.. డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని, ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తును కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

# బెంగాల్లో ఇక అధికారం బిజెపిదే

తమ ప్రభుత్వం రాగానే చొరబాట్లను పూర్తిగా కట్టడి చేస్తామని అన్నారు. ఇంతకాలం మమతా బెనర్జీ చొనబాట్లను ప్రోత్సహిస్తూ దేశ బవిష్తయ్‌కు సవాల్ విసిరారని మండిపడ్డారు. హుగ్లీ జిల్లాలోని బాలాగఢ్‌లో ఏర్పాటు చేసిన రెండో విడత ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. మే 5న దీదీ ఆట ముగుస్తుంది. భాజపా ప్రభుత్వం పూర్తి మెజార్టీతో ఏర్పాటవుతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, భద్రతకు చొరబాటుదారులు హాని కలిగిస్తున్నారు. బెంగాల్ యువత ఉద్యోగాలు, పేదల రేషన్‌ను దోపిడీ చేయడంతో పాటు దేశ భద్రతను దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 29న (రెండో విడత ఎన్నికల్లో) కమలం గుర్తుపై ఓటేయండి. ఇది మీరు కేవలం ఎవరో ఒకరిని ఎమ్మెల్యేని చేసేందుకో, భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికో కాదు.. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించడానికి. ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక బెంగాల్‌లోకి ఎవరూ చొరబడలేరు. ఇప్పటికే అక్రమ వలసదారులను భాజపా బయటకు పంపిస్తోందని అన్నారు. మరోవైపు, బెంగాల్‌లో జరుగుతున్న తొలి విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 3గంటల సమయానికి 78.77శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో ఈ రోజు ఉదయం 7గంటలకు పోలింగ్ మొదలైన విషయం తెలిసిందే. చివరి వార్తలు అందేసరికి బెంగాల్లో 79శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలుస్తోంది.

# జలదార కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**జలాధార, రెవెన్యూ, స్వచ్ఛభారత్ మిషన్ అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయి వీసీ:**

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి,జేసీ డా. నిధి మీనాలి**

**వైయస్సార్ కడప జిల్లాబ్యూరో చీఫ్ , ఏప్రిల్ 23:నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జలదార కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జలాధార అమలు, 22ఏ, రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, డిజిటల్ రెవెన్యూ రిజిస్ట్రీ, స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్,తదితర అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల కార్యదర్శులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధి మీనా, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జలదార కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఎటువంటి లోపాలు లేకుండా డ్వామా, జల వనరుల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.కార్యక్రమ నిర్వహణలో మండల, గ్రామ స్థాయి అధికారులు నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళికను తూచా తప్పకుండా అమలు చేయాలని సూచిస్తూ, బాధ్యతాయుతమైన పనితీరును కనబరచాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జి డిఆర్వో.వెంకటపతి, సీపీవో హాజరతయ్య, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్ సమీ, డ్వామా పీడి అదిశేషారెడ్డి, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడుకొండలు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# ఎండదెబ్బకు ఉపాధి కూలీ మృతి

**మద్దయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి**

**పని ప్రదేశాల్లో సౌకర్యాల కల్పనలో వైఫల్యంపై 'బికేయంయు' ఆగ్రహం**



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 23 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా రుద్రవరం మండలం కోటకొండ గ్రామంలో ఉపాధి పనులకు వెళ్లిన కుమ్మరి పెద్దమద్దయ్య (73) వడదెబ్బతో మృతి చెందడంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మద్దయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జిల్లాలో ఉపాధి పనులు ప్రారంభమైనప్పటికీ, క్షేత్రస్థాయిలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు.బుధవారం ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో పని చేస్తూ పెద్దమద్దయ్య ఒక్కసారిగా వాంతులు చేసుకుని కుప్పకూలిపోయారు. తోటి కూలీలు ఆయనను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందన్నారు.పని ప్రదేశాల్లో కనీసం తాగునీరు, నీడ కోసం చలువ పందిళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించకపోవడం వల్లే ఈ ప్రాణ నష్టం సంభవించిందని ఆయన మండిపడ్డారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మద్దయ్య కుటుంబానికి భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, అలాగే జిల్లావ్యాప్తంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరు చేద్దాం





**నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాల్సిందే**

**26న తిరుపతిలో వేలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**అనేక పోరాటాల ద్వారా కార్మిక హక్కులు, ఉద్యోగ భద్రత కోసం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరు చేద్దామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప పిలుపునిచ్చారు.గురువారం నాడు ఏఐటియుసి నగర సమితి ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు తిరుపతి నగరంలో జరుగు 18 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్కూటర్ ర్యాలీ కలెక్టరేట్ దగ్గర ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప సీనియర్ నాయకులు ఎన్ మనోహర్ మాణిక్యం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం కు వ్యతిరేకంగా పోరాడి కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని స్వాతంత్ర అనంతరం భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల భాగంగా ఉద్యోగం, ఉపాధి హక్కులు పరిరక్షణ కోసం అనేక పోరాట నిర్వహించామని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేస్తూ కార్పొరేట్ అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం పట్ల కార్మిక హక్కులు కాలరాయడమే అని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలో యూనియన్ ఏర్పాటు యాజమాన్లతో చర్చించి వేతనాలు పెంపు , సమస్య పరిష్కారం కాకపోతే సమ్మె పోయే హక్కు గతంలో ఉండేదని అయితే ఇప్పుడు ఆ సమస్య పరిష్కరించకుండా యాజమాన్యాలకు అనుకూలమైన లేబర్ కోడ్స్ రావడం కార్మిక తీవ్ర నష్టం జరుగుతుందని ఆరోపించారు.యాజమాన్యాలు ఒప్పుకుంటేనే పరిశ్రమలలో యూనియన్లు ఏర్పాటు అవకాశం ఈ లేబర్ కోడ్స్ లో ఉందని, కార్మికులను దోపిడీ చేసే యాజమాన్యాలు యూనియన్ ఏర్పాటు కి ఎలా అంగీకరిస్తారని కనీసం కేంద్ర ప్రభుత్వం కార్మికులతో ఎందుకు చర్చించలేదని విమర్శించారు.

**26న తిరుపతిలో వేలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ** ఏఐటిసి 18వ రాష్ట్ర మహాసభలో ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు తిరుపతి నగరంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు 26వ తేదీన 28 జిల్లాలనుంచి రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కార్మిక ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహా సభకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కౌర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య, ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి జి ఓబులేష్,ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రావులపల్లి రవీంద్రనాథ్ ,వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నగర అధ్యక్షులు జి చంద్రశేఖర్, డిప్యూటీ కార్యదర్శి టి రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ కృష్ణారెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నల్లన్న రవికుమార్ హాస్పిటల్ సెక్యూరిటీ గార్డు మిజెన్సీ నాయకులు ప్రణీత్ సుంకన్న. ఆటో యూనియన్ నాయకులు రాము అబ్బాసు. హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రంగనాయకులు విజయ్.ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న షాబీర్ భాష, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నల్లన్న, పాల్గొన్నారు.

# నేడు బండి ఆత్మకూరులో ఎక్స్ రే హ్యాండ్ సెట్ ఏర్పాటు

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 23 :** బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మొబైల్ హ్యాండ్ సెట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారులు భావన రెడ్డి సబిత, పేర్కొన్నారు. ఈ మొబైల్ హ్యాండ్సెట్ ప్రోగ్రాం ఒకరోజు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. స్త్రీ,పురుషులు ఎక్స రే హ్యాండ్ సెట్ ను వినియోగించుకోవాలని కోరారు 14 సంవత్సరములు పైబడిన స్త్రీ పురుషులకు రెండు వారాలకు మించి దగ్గు, ఆయాసం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, దగ్గినప్పుడు గళ్ళలో రక్తం పడటం వంటి లక్షణాలు ఉంటే అలాంటి వ్యక్తులందరూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ ఎక్స్ రే హ్యాండ్సెట్టు ప్రోగ్రాం ఒకరోజు మాత్రమే ఉంటుందని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యులు విజ్ఞప్తి చేశారు.

# సంజీవిని అవగాహన కార్యక్రమం

**రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి**



**కుప్పం, ( నంది పత్రిక) ఏప్రిల్ 23** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ వద్ద రైతు సేవా కేంద్రం లో టాటా సంజీవని అవగాహన కార్యక్రమం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి మాట్లాడుతూ... టా టా సంజీవని గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, సర్పంచ్ జే కే. సంతోష్, మండల యువత అధ్యక్షులు కనకరాజు, బీరప్ప, వెంకటాచలం, బాలు, వినోద్, రామప్ప, శరవణ, రామస్వామి, రమేష్, పళని, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏ ఏ న్ ఎం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గోవిందు కాలనీలో మంచినీటి ట్యాంకర్ ను ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి,గిడ్డయ్య



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు నగరంలోని 36వ వార్డులో గోవిందు కాలనీ నందు మంచినీటి ట్యాంకు ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య హాజరయ్యారు ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి రామాంజి అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని కొనసాగించారు ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి పాల్గొని మంచినీళ్ల బోరును మోటర్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించి వారు మాట్లాడుతూ నగరంలో వేసవికాలం వచ్చిందంటే ప్రజలందరూ కూడా మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతూ ఉంటారు ఇలాంటి సందర్భాల్లో కాలనీలో బోర్ వేసి మోటార్ బిగించి నీళ్లు కాలనీ ప్రజలకు నీళ్ల అందించిన నగర నాయకులను అభినందించారు ప్రతి కాలనీలో కూడా స్వశక్తితో ప్రభుత్వాలపైన ఆధారపడకుండా చిన్న చిన్న పనులన్నీ మనమే చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పేదలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం తక్షణమే పట్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ప్రభుత్వమే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి చేసి పోరాటాలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు అనంతరం జిల్లా కార్యదర్శి గిడ్డయ్య నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంబోళం శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు అన్వర్ శాఖ సహాయ కార్యదర్శి ధనలక్ష్మి శాఖ కార్యదర్శి రామాంజిగౌడ్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ కాలనీ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పన్నుల చెల్లింపునకు పెరుగుతున్న రద్దీ

**రూ.16.86 కోట్లు దాటిన వసూళ్లు**

**ముందస్తు చెల్లింపులపై 5% రాయితీకి ఆదరణ**

**కర్నూలు నగరపాలక కమిషనర్ చెల్లా ఓబులేసు**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఆస్తి పన్ను చెల్లింపులపై రాయితీ అవకాశం ప్రజల్లో చైతన్యం పెరగడంతో నగరపాలక కార్యాలయం, ప్రత్యేక కౌంటర్ల వద్ద పన్నుల చెల్లింపునకు రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. ఇప్పటివరకు రూ.16.86 కోట్లకు పైగా పన్నులు వసూలైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ముందస్తు చెల్లింపులపై ప్రభుత్వం ప్రకటించిన 5 శాతం రాయితీని, బకాయిలు ఏకమొత్తంలో చెల్లింపులపై 50% వడ్డీ రాయితీని నగర ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారు.

**ఏప్రిల్ 30 వరకే గడువు: కమిషనర్** ఆస్తిపన్ను బకాయిలపై ఏక మొత్తంలో చెల్లించిన వారికి 50% వడ్డీ రాయితీ అలాగే, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏక మొత్తంలో చెల్లింపులపై 5% వడ్డీ రాయితీ వినియోగించుకునే అవకాశం ఈనెల 30 వరకే. నగరపాలక నూతన, పాత కార్యాలయాలతో పాటు వివిధ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లకి పన్నుదారులు వెళ్లాలి. నగర ప్రజలందరూ సత్వరమే చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలి.



# నంద్యాల బాలికల ఉన్నత పాఠశాలలో నూతన భవనాలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 23 (నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదుల భవనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి భవనాలను ప్రారంభించారు . అనంతరం మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు . ఆడపిల్లల చదువుకు పెద్దపీట వేస్తూ, వారికి సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అందించేందుకు ఈ నూతన భవనాలు ఎంతగానో దోహదపడతాయని మంత్రి ఫరూక్ తెలిపారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు . నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు చేరువ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో డీఈవో జనార్ధన్ రెడ్డి, నిత్యానంద రాజు , విజయ కుమారి, శంకర్ ప్రసాద్, బ్రహ్మం నాయక్, శంకర్ రెడ్డి, హెచ్ఎం చిత్రలేఖ , లక్ష్మీదేవి, ఉర్దూ డిఐ అస్మద్దీన్, కాంట్రాక్టర్ రవి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దళిత క్రైస్తవులని ఎస్సీలుగా గుర్తించాల్సిందే

# డి హెచ్ పి ఎస్ జిల్లా సదస్సు లో వక్తల డిమాండ్

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా రామచంద్ర అధ్యక్షతన సి. ఆర్ భవన్ జరిగిన ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కరవధి సుబ్బారావు సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మహేష్ లు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 'దేశంలో షెడ్యూల్డ్ కులాల వారందరినీ ఒకే సమూలంగా పరిగణించాలి' అనే ప్రతిపాదన చేశారన్నారు. 1936లో రూపొందించిన జాబితాను దేశ అధ్యక్షుడి చేత 1950లో చట్టబద్ధం చేయాలని, దాని మార్పులు చేర్పులు చేసి అధికారం మాత్రమే పార్లమెంట్కు ఉండాలని ప్రతిపాదించారన్నారు. అందుకు అనుగుణంగా రాజ్యాంగ అధికరణలు 341. 342 లను రూపొందించారన్నారు. ఆ జాబితాను తయారు చేసే అధికారం పార్లమెంటుకు ఇస్తే దానికి సుదీర్ఘకాలం పడుతుందని భావించిందన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం పాటించిన పద్ధతినే కొనసాగిస్తూ 1950 నాటికి షెడ్యూల్ కులాల జాబితాను రూపొందించింది అన్నారు. కానీ 1956లో సిక్కు మతంలో ఉన్న దళితులను షెడ్యూల్ కులాల జాబితాలో చేర్చారన్నారు. 1990లో బౌద్ధం స్వీకరించిన వారిలోనూ కులాలు వివక్షత ఉందని గుర్తించి పార్లమెంటు సవరణ ద్వారా షెడ్యూలు కులాల జాబితాలో ఈ రెండు సవరణలు ఏమి చెబుతున్నాయి? మానవ గౌరవానికి చాలా మెరుగైన స్థానం ఇచ్చిన సిక్కుమతం, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఆవిర్భవించిన బౌద్ధం కూడా కుల వ్యవస్థ నుంచి తప్పించుకోలేకపోయాయి. వాటిలో ఉన్న వారిని కూడా షెడ్యూల్ కులాలుగా గుర్తించడం ద్వారా, రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులు, ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ఇచ్చే ప్రత్యేక రక్షణలో వారికి అందించే ప్రయత్నం జరిగిందన్నారు. అంటే మతం మార్చే కులం పోదు అనే సత్యాన్ని ప్రభుత్వాలు ఇప్పటికే అంగీకరించాయి అని వారన్నారు. కానీ హిందూ మతం నుంచి మారి క్రైస్తవ, ఇస్లాం మతాలు స్వీకరించిన వారి కులాల గుర్తింపు మాత్రం అంతరించిపోతుందని నమ్మ మంటుంది న్యాయస్థానం! కానీ వాస్తవం వేరు క్రైస్తవం స్వీకరించిన వారిని వారి కులాలు వెంటాడుతూనే ఉన్నాయి అన్నారు. క్రైస్తవంలోకి మారిన అగ్ర కులస్తులు అక్కడ పెత్తనం వివక్షతను ప్రదర్శిస్తుదన్నారు. మతంలోనే కులాదారిత వివక్షత ఉంటే, ఆ మతంలోకి మారిన వారి పట్ల ఆధిపత్య కులాలు చూపే వివేక్షత గురించి చెప్పనక్కర్లేదన్నారు. మతానికి, జెండర్ కు,పుట్టుకకు,కులానికి అతీతంగా వివక్షతకు వ్యతిరేకంగా రక్షణ పొందే హక్కు అధికరణ 15(1)లో ఉన్న తర్వాత చట్టం ముందు సమానత్వం అనే భావన 14 అధికరణలో ఉన్న తర్వాత క్రైస్తవంలోకి మారిన వారికి కులం లేదు కాబట్టి - ఎస్సీ ఎస్టీ అత్యాచారాలు నిరోధక చట్టం ద్వారా రక్షణకు అర్హులు కారు అనడం రాజ్యాంగానికి తప్పుడు వ్యాఖ్యానం చేయడమే అన్నారు. ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉన్న ఏ చట్టమైన చెల్లుబాటు కాదని అధికరణ 13 (1) ఉంటుంది 1950 జాబితాలో ఉన్న షెడ్యూల్ కులాల గుర్తింపు ద్వారా అతి కొద్ది మందికి రాజకీయ ప్రాధాన్యత వహించే అవకాశాలు వస్తున్నాయని వారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన హక్కులు రావచ్చు. కానీ మతం మారిన వారు కులం పేరుతో జరిగే అవమానాలు నుంచి కుల దౌర్జన్యాలు వివక్షత నుంచి సమాన రక్షణ కూడా వారి ప్రాథమిక హక్కు అని వారన్నారు. హిందూమతంలో ఉంటేనే షెడ్యూల్ కులాలకు గుర్తింపు. తద్వారా వివక్ష కు వ్యతిరేకంగా రాజ్యాంగ రక్షణ ఉంటుందని వాదన రాజ్యాంగ నైతికతను ప్రతిబింబించడం లేదన్నారు. సమాజం పాటిస్తున్న వివక్షలలో కుల వివక్ష ఒక ప్రధాన రూపం అన్నారు. షెడ్యూల్ కులం గుర్తింపు ద్వారా,




వ్యవస్థీకృతమైన వివక్ష పోవాలన్నారు. వారికి ప్రత్యేక రక్షణ ఉండాలి అది హిందూ మతంలో ఉన్నందుకు తాయిలంలాగా భావించడం రాజ్యాంగ న్యాయం అనిపించుకోదన్నారు. క్రైస్తవంలో కులం లేదు కాబట్టి వివక్షత లేదనడం అన్యమన్నారు.

ఇది సామాజిక పునాదుల్లో లోతుగా వేళ్లూను కొని.విస్తరించి ఉన్న సాంఘిక వివక్ష రూపాలను చూడనట్లు నటించడమేనన్నారు. వర్తమాన రాజకీయాలలో ముస్లింలకు క్రైస్తవులకు ఉన్న స్థానం రోజురోజుకు దిగజారిపోతుందన్నారు. ఈ తీర్పు ప్రస్తుత సామాజిక రాజకీయ శైలికి అనుగుణంగా ఉందన్నారు.బాధితులకు అండగా నిలవగలిగే రాజ్యాంగ నైతికతకు అనుగుణంగా మాత్రం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు రివ్యూటేషన్ వేయాలని చెప్పేసి ఈ సందర్భంగా డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి వైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి. నాగరాజు. ఆశ.శైలజ.నల్లన్న . రవి.అశోక్ సుధాకర్. శ్రీను. నాగరాజు. మాణిక్యం.మధు.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించండి.

# రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ



**చాగలమర్రి ఏప్రిల్ 23నంది పత్రిక** అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్స్ ఏఐటీయూసీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ ఆధ్వర్యంలో గురువారం చాగలమర్రి తహసిల్దార్ ఫణీంద్రుడు కి వినతి పత్రం సమర్పించారు. కనీస వేతనాలు 26, వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి వినతి పత్రంలో తెలియజేశారు. అంగన్వాడి సెంటర్లకు మే నెల పూర్తిగా సెలవులు ఇవ్వాలన్నారు. హెల్పర్స్ పదోన్నతుల జీవోను సవరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లు గా మార్చాలి. అంగన్వాడి టీచర్లకు అదనపు పనులైన సర్వేలు, పెన్షన్ల పంపిణీ, బిఎల్ఓ డ్యూటీ, తదితర పనులను అప్పగించరాదని డిమాండ్ చేశారు. ఎండలు అధికంగా ఉండడం వలన ప్రీ స్కూల్ పిల్లలు సెంటర్ కు రాలేని పరిస్థితి ఉందన్నారు. కాబట్టి సెలవులు తప్పక ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక సమస్యలు అంగన్వాడి టీచర్లకు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే విచారించి పరిష్కరించాలని కోరారు. మెమోరండం సమర్పించిన వారిలో అంగన్వాడి టీచర్లు రజిని, అంగన్వాడి సహాయకులు జ్యోతి, భార్గవి, గుర్రమ్మ, మేరీ, తదితరులు ఉన్నారు.

# పాఠశాల మైదానం కబ్జాపై మంత్రి ఎన్ఎండి ఫరూక్

# సీరియస్ కబ్జాదారులపై కఠిన చర్యలకు ఆదేశం



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 23 ( నంది పత్రిక )** నంద్యాల నగరంలోని టెక్కె మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానాన్ని ఆక్రమించి నిర్మించిన గోడను తక్షణమే కూల్చివేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థల ఆస్తులను, విద్యార్థుల ఆట స్థలాలను కబ్జా చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. పాఠశాల మైదానంలో నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా నిర్మించిన కాంపౌండ్ గోడను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు మంత్రి ఫరూక్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ స్థలాన్ని, ముఖ్యంగా విద్యార్థులకు ఉపయోగపడే క్రీడా మైదానాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వ్యక్తులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. నంద్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఏమాత్రం సహించబోమని, కబ్జాదారులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రి ఫరూక్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పాఠశాల మైదానాలు విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినవని . వాటిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం అన్నారు . ఆక్రమణలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరిస్తాం అని తెలిపారు . విద్యార్థుల ఆట స్థలాన్ని కాపాడటంలో అధికారులు అలసత్వం వహించకూడదని, తక్షణమే క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టి నివేదిక సమర్పించాలని మంత్రి ఫరూక్ సూచించారు.

# విద్యా వ్యాపారం పై సమరశీ పోరాటాలకు సిద్ధం కావాలి

**ప్రభుత్వ విద్యను విధ్వంసం చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.వలరాజు**

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం స్థానిక సి ఆర్ భవనం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి . వలరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణం బాధ్యులు బి. గిడ్డయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా విలేకరులతో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి వలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ప్రభుత్వ విద్యను పరిరక్షించాల్సిన బాధ్యత నుంచి క్రమంగా తప్పుకుంటూ చివరికి కూటమి ప్రభుత్వ హామీలను కూడా మరచిపోయి ప్రభుత్వ విద్యను ఉన్నత విద్యను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్లకు అందజేస్తున్నది అని అందువల్లనే ఏపీఎస్ సిహెచ్ఇ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తూ నిబంధనలకు విరుద్ధంగా కూటమి ప్రభుత్వం కమిషనరేట్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ ( సి హెచ్ ఈ) జీవో నెంబర్: 3 తీసుకోని వచ్చిందని మరో పక్కన ఇంటర్మీడియట్ విద్యా మండలి మార్చి 18 వ తారీఖున ప్రైవేట్ కళాశాల ఎక్కడా కూడా బోర్డులను గాని వీడియోల ద్వారా ప్రచారం గానీ విద్యార్థులను కచ్చితంగా ఉత్తీర్ణులు చేస్తాం గాని ఇవ్వకూడదని ప్రవేట్ విద్యాసంస్థలకు ఇంటర్ విద్యా మండలి బోర్డు కార్యదర్శి పి రంజిత్ భాష తెలిపినప్పటికీ రాష్ట్రంలో ఏ ఒక్క కళాశాల పాటించకపోగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు పైగా కమీషనరేట్ ఆఫ్ ఫైర్ ఎడ్యుకేషన్ సిహెచ్ కమిషనర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా ఐఏఎస్ మార్చి 27వ తారీఖున ఫేక్ కోచింగ్ సెంటర్ లపై చర్యలు తీసుకుంటాము, అని ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సెంటర్లకు కొత్త నిబంధనలు తీసుకొని వచ్చారు అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఓ పక్క ప్రక్షాళన చేస్తున్నామంటూనే మరో పక్కన కార్పొరేట్ విద్యకు రెడ్ కార్పొరేట్ వేస్తున్నది అందుకు సందేహమే లేదు రాష్ట్రంలోని నకిలీ కోచింగ్ సెంటర్ల పై చర్యలు లేక విద్యార్థులను తల్లిదండ్రులని మభ్య పెట్టేందుకు మాత్రమే ప్రొసీడింగ్స్ విడుదల చేస్తూన్నారు అని అన్నారు బైజూస్, ఫిజిక్స్ వాలా,ఎన్నో అనుమతి లేని సెంటర్ ఉన్న జేఈఈ మెయిన్స్ , మెడిసిన్ పేరుతో దోచుకున్న చర్యలు లేవు, అయినా కార్పొరేట్ విద్యకు పరోక్షంగా కూటమి నేతలు ఊతం అందుస్తున్న కూటమి ప్రభుత్వం ఇంకా ప్రభుత్వ విద్యను పరిరక్షిస్తామంటూనే మభ్యపెడుతున్నారు, ఇంటర్ విద్యలో మొదటి సంవత్సరం 77% రెండవ సంవత్సరం 81% ఉన్న ఫెయిల్ కూడ అదే కార్పొరేట్ విద్యా సంస్థలో ఉన్న తల్లిదండ్రులకు, బయటకు, చెప్పకుండా ఉన్నారు ప్రాంతీయ ఆర్ఐవోలుగా వ్యవహరిస్తున్న వారు దీన్ని బయట పెట్టవలసిన అవసరం ఉన్న పట్టనట్టు ఉన్నారు, అదే క్రమంలో అడ్మిషన్లు అక్రమంగా చేస్తూ పుస్తకాల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కార్పొరేట్ల మంత్రిగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు ఇప్పటికి విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విద్యార్థులు వేధింపులు గురి చేస్తున్నాయన్నారు విడుదల చేస్తామని చెప్పిన 1200 కోట్లలో కూడా ఇంకా పెండింగ్లో ఉండడం 2024 -2025 విద్యా సంవత్సరానికి చెల్లించకపోవడం వల్ల ప్రభుత్వ పెద్దల ఆదేశాలు వచ్చి నా విద్యార్థులకు కష్టాలు మాత్రం తప్పలేదు అని అన్నారు అందుకే ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిపి పోరాటాలకు సిద్ధమొద్దామని అన్నారు అనంతరం ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి సోమన్న, యస్. షాబిర్ భాష, జిల్లా ఆఫీస్ బేరర్స్ శరత్ కుమార్, వీరేష్ నగర కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో 908 మంది విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ లకు శాంసంగ్ 5+ స్మార్ట్ ఫోన్లు పంపిణీ

**స్వయం సహాయక సంఘాల సేవలకు సాంకేతిక బలం**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో డి.ఆర్.డి.ఎ-సెర్ప్ కు సంబంధించిన వివోఏ లకు మొబైల్ ఫోన్స్ ను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లాలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు స్మార్ట్ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ స్మార్ట్ఫోన్లు కీలకంగా ఉపయోగపడతాయన్నారు. జిల్లాలోని మొత్తం 908 మంది ఋూాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యాధునిక 5+ సదుపాయం కలిగిన శాంసంగ్ స్మార్ట్ఫోన్లు పంపిణీ చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ స్మార్ట్ఫోన్లు గ్రామీణ మహిళా సంఘాల అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సంఘాల ఆర్థిక లావాదేవీలను ఆన్లైన్లో నమోదు చేయడం సులభతరం అవుతుందన్నారు. ప్రభుత్వ పథకాల సమాచారాన్ని వేగవంతంగా గ్రామీణ ప్రజలకు చేరవేయడంలో స్మార్ట్ఫోన్లు కీలకంగా ఉపయోగపడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో సాంకేతికత వినియోగం మరింత విస్తరించాలని, ఋూాం ఈ సదుపాయాన్ని సమర్థంగా వినియోగించి సంఘాల పురోగతికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలను త్వరగా పూర్తి చేయాలి

**-సమయపాలన పాటించాలి**

**- సచివాలయాలడిప్యూటీ ఎం.పీ.డీ.ఓ. కె.పిఆర్.శర్మ**



**కొత్తపల్లి - నంది పత్రిక:** గ్రామాల్లో జరిగే ప్రభుత్వ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని సచివాలయాల డిప్యూటీ ఎంపీడీఓ కె.పిఆర్.శర్మ సూచించారు గురువారం మండలంలోని దుద్యాల గ్రామంలోనీ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది ముందుగా సిబ్బంది హాజరు రిజిస్టర్, క్యాజువల్ లీవ్స్, అకౌంట్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సకాలములో విధులకు హాజరు కావాలని, బయో మెట్రిక్ ప్రతి రోజు ఉదయము మరియు సాయంత్రము వెయ్యాలన్నారు.కార్యాలయ పని మీద వెళ్ళవలసి వచ్చినపుడు, మూమెంట్ , రిజిస్టర్లలో నమోదు చేయవలెన్నారు సర్వే లను సకాలంలో పూర్తి చేయలన్నారు ఉన్నతాధికారులు తనిఖీ నిమిత్తము సచివాలయాలను సందర్శించినప్పుడు వారు అడిగిన రికార్డులను చూపాలన్నారు సిబ్బంది హాజరు శాతము 100 పర్సెంట్ ఉండవలెనని అన్నారు. సకాలంలో హాజరు కాని సిబ్బంది పై శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే పెండింగ్ లో ఉన్న సర్వే లను త్వరగా పూర్తి చేయవలెనని ఆదేశించారు.

# నీరు కలుషితం కాకుండా పాడైన బోర్లు తొలగించండి.

**ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.**



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 23నంది పత్రిక** మరమ్మత్తులకు గురైన బోర్లలోని కలుషిత నీరు తాగడం వలన రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, వాటిని తొలగించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని 39, 41 వార్డులు చెన్నారెడ్డి కాలనీ, అంబేద్కర్ కాలనీ లో ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి ఇంచార్జి కమిషనర్ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మురుగునీటి కాలువలు, రోడ్డు సరిగా లేవని, త్రాగునీరు సరిగా రావడం లేదని, పాడైపోయిన బోర్లను తీసివేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పాడైన బోర్లను మరమ్మతులు చేసినా నీటి కలుషితం వలన రోగాలు వస్తాయని, వాటిని తొలగించాలని అధికారులకు సూచించారు. త్రాగునీరు ప్రజలకు సరిపడేన్ని, ఒక నిర్దిష్ట సమయంలో సరఫరా చేయాలని తెలిపారు. కాలువలు, రోడ్లు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. ఇంచార్జి కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ వెంకట ప్రసాద్, ఏసిపి మూర్తి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి, ఆర్.ఐ.నరేష్ తదితరులు ఉన్నారు.

# భగీరథ మహర్షి స్ఫూర్తితో జలధార జలహారతి కార్యక్రమం అమలు



## జిల్లాలో జలధార కార్యక్రమాలతో భూగర్భ జలాల పెంపు లక్ష్యం.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

## భగీరథుని తపస్సు, సంకల్పం నేటి తరానికి స్ఫూర్తి - పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి

## భగీరథుని సంకల్పం స్ఫూర్తిగా ముందుకు సాగాలి పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**భగీరథ మహర్షి స్ఫూర్తితో కర్నూలు జిల్లాలో జలధార జల హారతి కార్యక్రమాలతో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనులు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ భగీరథ మహర్షి రాష్ట్రస్థాయి జయంతి సందర్భంగా శ్రీ భగీరథ మహర్షి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగీరథ మహర్షి తపస్సు, సంకల్పం, పట్టుదలతో గంగను భూమిపైకి తెచ్చిన గొప్ప ఆదర్శాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. భగీరథ మహర్షి కృషి మనకు నీటి విలువను గుర్తు చేస్తుందని తెలిపారు. జిల్లాలో నీటి వనరులు తక్కువగా ఉండటం వల్ల నీటి సంరక్షణ అత్యవసరమని చెప్పారు. వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో సుమారు 8000 హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేపట్టామని, దీన్ని మరింత విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. వరి పంటకు అధికంగా నీరు అవసరమవుతుందని, అందువల్ల వరి సాగును తగ్గించి ఇతర పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. దీంతో నీటి వినియోగం తగ్గి ఇతర పంటలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నీటి భద్రత కోసం జలధారజలహారతి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పాత చెరువులు, కాలువలు పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ చేసి పునరుద్ధరిస్తున్నామని జిల్లాలో 246 ఎంఐ చెరువులు, 435 కుంటలు ఉన్నాయని, వాటిని పూడికతీత చేసి కాలువల ద్వారా నీటిని నింపి భూగర్భ జలాలను పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. చెరువులను అనుసంధానం చేయడం ద్వారా ఒక చెరువులోని అదనపు నీటిని మరొక చెరువుకు మళ్లించి నీటి వృథాను నివారిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 3445 పనులను గుర్తించి అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ చర్యల వల్ల భూగర్భ జలాలు పెరిగి బోర్‌వెల్స్ సక్రమంగా పనిచేస్తాయని, వేసవికాలంలో నీటి సమస్య తగ్గుతుందని తెలిపారు. జిల్లాలో భూగర్భ జల మట్టాన్ని 3 మీటర్ల వరకు తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు. ఈ పనుల్లో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కార్మికులను వినియోగిస్తూ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలకు ప్రజలు కూడా సహకరించాలని, ముఖ్యంగా నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రకృతి సంపదలను, నీటి వనరులను కాపాడుతూ రాబోయే తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిదని అన్నారు. నీటి భద్రత, ప్రకృతి పరిరక్షణ విలువలను పెద్దలు చిన్నవారికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.భగీరథుని తపస్సు, సంకల్పం నేటి తరానికి స్ఫూర్తి - పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ...శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను రాష్ట్ర స్థాయి లో కర్నూలు జిల్లాలో నిర్వహించడం పట్ల ఆనందమన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మహర్షి భగీరథుడు తన అపారమైన సంకల్పం, అచంచలమైన దీక్ష, తపస్సుతో గంగను భూమిపైకి తీసుకువచ్చి మానవాళికి మహోపకారం చేసిన మహనీయుడని ఆమె కొనియాడారు. ఆయన ఉప్పర సాగరకులానికి చెందినవారని, ఆ కులానికి గొప్ప చరిత్ర సాంప్రదాయం ఉందని పేర్కొన్నారు. భగీరథ మహర్షి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజం మేలు కోసం చేసిన తపస్సు, ఆయన చూపిన మార్గం నేటి తరానికి గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో 52 బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తోందని వివరించారు. భగీరథుడు మాదిరిగా ప్రతి ఒక్కరూ తమకే పరిమితం కాకుండా సమాజం కోసం పనిచేయాలనే సంకల్పాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.భగీరథుని సంకల్పం స్ఫూర్తిగా ముందుకు సాగాలి పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుఈ సందర్భంగా పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ..., శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను కర్నూలు జిల్లాలో నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన భగీరథుని పట్టుదల, తపస్సు, అచంచల సంకల్పం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. భగీరథ మహర్షి గొప్ప చరిత్ర కలిగిన మహనీయుడు అని, ఆయన జీవితం సమాజానికి సేవ చేయాలనే స్ఫూర్తిని అందిస్తుందని అన్నారు. ఉప్పర సాగర కులంలో పుట్టిన ప్రజల్లో కట్టుబాటు, కష్టపడే స్వభావం, సమాజం పట్ల బాధ్యత ఉన్నతంగా ఉంటుందని ఆయన వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో ఇటువంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సమాజంలోని అన్ని వర్గాలకు గౌరవం లభిస్తోందని తెలిపారు. భగీరథుని మాదిరిగా ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాల సాధనలో పట్టుదలతో ముందుకు సాగుతూ, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.బీసీలకు ప్రాధాన్యత మహిళా విద్యతోనే



అభివృద్ధి: భగీరథుని స్ఫూర్తితో ముందుకు సాగుదాం గుడిసె కృష్ణ టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణ మాట్లాడుతూ....బీసీలు మరియు వెనుకబడిన వర్గాలకు పదవులు కల్పించి వారికి ప్రాధాన్యతనిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. భగీరథుడు మహర్షి కంటే గొప్ప వ్యక్తి అని పేర్కొంటూ, గంగాదేవిని భూమికి తీసుకువచ్చిన ఆయన సంకల్పం, పట్టుదల ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ప్రస్తుత కాలంలో అభివృద్ధి సాధించాలంటే విద్యే ప్రధాన మార్గమని, ముఖ్యంగా ఆడపిల్లలను చదివిస్తే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాలికల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. అలాగే, భగీరథుని స్ఫూర్తిని నిలబెట్టేందుకు ఆదోనిలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయడానికి తాము పూర్తి సహకారం అందిస్తామని గుడిసె కృష్ణ తెలిపారు.బీసీల గౌరవం కోసం ప్రభుత్వ కృషి అభినందనీయం ఉప్పర సాగర సంఘం చైర్మన్ వెంకట రమణప్ప ఉప్పర సాగర సంఘం చైర్మన్ వెంకట రమణప్ప మాట్లాడుతూడ బీసీలలో పుట్టిన మహర్షులను గుర్తించి వారి జయంతులను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం అని అన్నారు. ప్రత్యేకంగా ఎన్నికల ముందు నారా లోకేష్ ఆధ్వర్యంలో సాధికార కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా బీసీలకు రాజకీయంగా, సామాజికంగా మరింత బలం చేకూరిందని పేర్కొన్నారు. అలాగే ఎన్టీ రామారావు పార్టీ స్థాపించిన నాటి నుంచే బీసీలకు ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సమాజంలో ప్రతి వర్గాన్ని గౌరవించడం, సమాన అవకాశాలు కల్పించడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు బీసీల ఆత్మగౌరవాన్ని పెంపొందించడంతో పాటు సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని వెంకట రమణప్ప అభిప్రాయపడ్డారు.అనంతరం బీసీ వసతి గృహాల్లో ఇంటర్ మొదటి, ద్వితీయ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాతో సన్మానించి, మెడల్స్ తో అభినందించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన్న, ఉప్పర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు, జిల్లా ఉప్పర సంఘం అధ్యక్షులు శివన్న, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, డిసిఎంఎస్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, రాష్ట్ర ఉప్పర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.వి ప్రసాద్, రామ గిడ్డయ్య, సురేష్ బాబు, జాతీయ బిసి అధ్యక్షులు నక్కలమిట్ట శ్రీనివాసులు. బి.సి కుల సంఘ నాయకులు మాదన్న, కోడుమూరు రాముడు, జిల్లా అధ్యక్షులు గోనబావి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం





## యువతను కాపాడటం అందరి బాధ్యత: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**నషా ముక్త్ భారత్ ద్వారా యువతకు అవగాహన కల్పించి కర్నూలు జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు.నషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం పోలీస్ శాఖ ఈగల్ ఆధ్వర్యంలో నగరం లోని రాజ్ విహార్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన వాకథాన్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో యువత ఎక్కువగా ఆల్కహాల్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, వీటి కారణంగా అనేక మంది యువకుల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకుంటున్న ప్రతిభావంతులైన విద్యార్థులు కూడా మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్న ఉదాహరణలు మన ముందున్నాయని పేర్కొన్నారు. పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాల దుష్ప్రభావాలను వివరించడం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా డ్రగ్స్‌కు బానిసైన వారికి పునరావాసం కల్పించేందుకు డీ-అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి, సైకియాట్రిస్టుల ద్వారా చికిత్స అందిస్తున్నామని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారు ఎవరితో తిరుగుతున్నారు, వారి అలవాట్లు ఎలా ఉన్నాయో గమనిస్తూ ఉండాలని సూచించారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు కనిపించినప్పుడు వెంటనే స్పందించి సరైన మార్గంలో నడిపించాలని కోరారు. దేశవ్యాప్తంగా సుమారు 16 కోట్ల మంది మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న పరిస్థితి ఆందోళనకరమని పేర్కొన్న కలెక్టర్, ఈ సమస్యను ఎదుర్కొనడం కోసం సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ప్రభుత్వం కూడా పాఠశాల స్థాయిలో యోగా, ధ్యానం, నైతిక విలువలపై అవగాహన కల్పిస్తూ యువతను సరైన దిశలో నడిపించే ప్రయత్నాలు చేస్తున్నదని వివరించారు.మాదకద్రవ్యాల నిర్మూలన ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాను పూర్తిగా మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ...**

మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజానికి కూడా తీవ్రమైన హానిని కలిగిస్తుందని తెలిపారు.

అవగాహనతోనే ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు..“నషా ముక్త్ భారత్” లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మత్తు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, ఈగల్ ఎస్సై సుజన్ కుమార్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## అనంతబాబు వ్యవహారం: భగ్గుమన్న దళిత సంఘాలు.. రాష్ట్రవ్యాప్తంగా నిరసన జ్వాలలు

దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా మరోసారి తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులోని సాక్షులను అనంతబాబు బెదిరించడమే కాకుండా, వారికి డబ్బు ఎర చూపి కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ దళిత సంఘాలు, తెలుగుదేశం పార్టీ నాయకులు రెండో రోజు కూడా తమ నిరసనలను కొనసాగించారు. కాకినాడ నుంచి మొదలుకొని కోస్తా, రాయలసీమ, మన్యంలోని ఏజెన్సీ ప్రాంతాల వరకు ఆందోళనలు విస్తరించాయి. నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేసి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దళిత, గిరిజన సంఘాలు రోడ్డెక్కాయి.

**సిట్ దర్యాప్తుతో వెలుగులోకి వచ్చిన వాస్తవాలు** గతంలో సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని అనంతబాబు కారులో తీసుకొచ్చి అతని కుటుంబ సభ్యులకు అప్పగించడం “డోర్ డెలివరీ హత్య“గా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రమాదవశాత్తూ చనిపోయాడని చిత్రీకరించే ప్రయత్నం చేసినా, పోస్టుమార్టం నివేదికలో గాయాలు ఉన్నట్లు తేలింది. అయితే, కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. సిట్ విచారణలో సుబ్రహ్మణ్యం శరీరంపై ఏకంగా 31 చోట్ల బలమైన గాయాలు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, ఇది అత్యంత కిరాతకమైన హత్య అని తేలింది. ఈ నివేదిక బయటకు రావడంతోనే అనంతబాబులో భయం మొదలై, సాక్షులను బెదిరించే స్థాయికి దిగజారారని దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# ఏప్రిల్ 24 వ తేదీన సిఏటి, సి ఈ టి, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో...** 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 24 వ తేదీన సిఏటి, సిఈటి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థ 2026-27 విద్యా సంవత్సరమునకు 5, 6, 7, 8 వ తరగతులకు ప్రవేశ పరీక్ష కొరకు సిఏటి నిర్వహణ & ఇంటర్మీడియట్, డిగ్రీ మొదటి సంవత్సరం కొరకు సిఈటి ప్రవేశ పరీక్ష నిర్వహణ కు సంబంధించి సంబంధిత అధికారులతో, చీఫ్ సూపరింటెండెంట్ లతో కలెక్టర్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 24 వ తేదీన (5, 6, 7 మరియు 8వ తరగతులు) ప్రవేశ పరీక్ష ఉ.10 గం.ల నుండి మ.12 గం.ల వరకు 27 పరీక్షా కేంద్రాలలో జరుగుతుందన్నారు. 6310 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవుతున్నారన్నారు. అదే విధంగా (ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ మొదటి సంవత్సరం) ప్రవేశ పరీక్ష మ.2.30 గం.ల నుండి సా.5 గం.ల వరకు 35 పరీక్షా కేంద్రాలలో జరుగుతుందన్నారు. 7613 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవుతున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష రాసే వారిలో 15% మంది విద్యార్థులు మన జిల్లా నుంచి ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు తగినంత మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వేసవి దృష్ట్యా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అంబులెన్స్‌ను కూడా అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అభ్యర్థుల సౌకర్యార్థం అన్ని బస్టాండ్ల నుండి పరీక్షా కేంద్రాలకు నిరంతరం బస్సు సర్వీసులు నడపాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఎండాకాలం కాబట్టి కొంచెం క్షుణ్ణంగా పర్యవేక్షించవలసిందిగా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందన్నారు. కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ మరియు జిరాక్స్ సెంటర్లను ఆ రోజు మూసివేయాలని కలెక్టర్ తహశీల్దార్ ను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో పరిశుభ్రత, తాగునీరు, మెడికల్ క్యాంపులు ఖచ్చితంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేలా గదులు ఉండాలన్నారు. గదులు నీట్‌గా ఉండటంతో పాటు కిటికీలు తెరిచి ఉంచి గాలి, వెలుతురు వచ్చేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు కింద కూర్చుని పరీక్ష రాయకూడదని, ఫర్నిచర్ అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒకవేళ లేకపోతే వాటిని అద్దెకు తీసుకుని అయినా సరే ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇన్విజిలేటర్లకు మొబైల్ ఫోన్లను అనుమతించరాదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ గోవింద, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్, కన్వీనర్ ప్రిన్సిపాల్ పుష్ప రాజ్, చీఫ్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణే లక్ష్యం.

## అలసత్వం వహిస్తే సహించేది లేదు... గట్టిగా పనిచేయాలి.

## డయల్ 112 కాల్స్ పై వెంటనే స్పందించాలి.

## జిల్లాలో రాత్రి గస్తీ , విజిబుల్ పోలీసింగ్ బలోపేతం చేయాలి.

## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

## పోలీసు అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం .




**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** నేర నియంత్రణే లక్ష్యంగా గట్టిగా పని చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సంధర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులతో మాట్లాడుతూ...జిల్లాలో పోలీసు అధికారులు అలసత్వం వహించకుండా గట్టిగా పని చేయాలన్నారు. గట్టిగా పని చేయకపోతే శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రోబేషనరీ ఎస్సైలు ప్రోబేషనరీ పిరియడ్ లో బాగా పని చేయాలన్నారు. డయల్ 112 కాల్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే పోలీసు ఉద్యోగానికే సమస్యలు వస్తాయన్నారు. డిజిపి ఛీఫ్ ఆఫీస్ నుండి మానిటరింగ్ చేస్తుంటారన్నారు. సిసియస్ పోలీసుల పని తీరు గురించి ఆరా తీశారు. నేర పరిశోధన కు బాగా కృషి చేయాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీ తిరిగే పోలీసు బృందాలు మొబైల్ చెక్ డివైస్ పరికరంతో అనుమానితుల వేలి ముద్రలు సేకరించాలన్నారు. రాత్రి గస్తీ లు , విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలన్నారు. పోలీసు బృందాలుగా ఏర్పడి పకడ్బందీగా తనిఖీలు చేయాలన్నారు.పెండింగ్ కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయించాలన్నారు.డ్రోన్ కెమెరాలను నేరాల నియంత్రణకు సమర్థవంతంగా ఉపయోగించాలన్నారు .ప్రాపర్టీ కేసులను చేధించాలన్నారు. రికవరీ శాతాలను పెంచాలన్నారు.

పీజీఆర్ఎస్ పిటిషన్లను నిర్లక్ష్యం చేయకుండా, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని వేగంగా పరిష్కరించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారి పై పిడి యాక్ట్ లు నమోదు చేయాలన్నారు. పోక్సో కేసులలో 60 రోజుల లోపు చార్జ్ షీట్ లు నమోదు చేయాలన్నారు. గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు వెంకట్రామయ్య , ఉపేంద్రబాబు, భార్గవి , సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ముగిసిన జన గణన శిక్షణా కార్యక్రమం



**మంత్రిపాడు ఏప్రిల్ 23నంది పత్రిక :** నందవరం ఆదర్శ పాఠశాల నందు నిర్వహించబడుతున్న మూడవ విడత జనాభా గణన 2027 శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ శిక్షణలో ఎన్యుమరేటర్లు మరియు సూపర్ వైజర్ లకు గృహాల గణన విధానం,కుటుంబ వివరాల సేకరణ,డేటా నమోదు పద్ధతులు,మొబైల్ యాప్ వినియోగం మరియు ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గాలపై ఫీల్డ్ ట్రైనర్ లు సమగ్ర అవగాహన కల్పించారు.ముగింపు కార్యక్రమంలో మండల తహశీల్దార్ అనీల్ కుమార్ మాట్లాడుతూ సెన్సస్ అనేది దేశ అభివృద్ధికి పునాది లాంటి కార్యక్రమనీ,ఎన్యూమరేటర్ లు మరియు సూపర్వైజర్ లు క్షేత్ర స్థాయిలో నిబద్ధతతో పనిచేసి,జనాభా గణన 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ప్రజల సహకారం లేకుండా సెన్సస్ విజయవంతం కాదని,అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎంతో సమర్థవంతంగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించిన ఫీల్డ్ ట్రైనర్ లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర ప్రసాద్,ఫీల్డ్ ట్రైనర్ లు హరనాథ్,కలిశెట్టి రాజేంద్ర కుమార్,ఏ.ఎస్.ఓ రామ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల, సంకల్పానికి నిలువెత్తు నిదర్శనం అపర భగీరథ మహర్షి

## ఇంచార్జి డిఆర్ఓ వేంకటపతి కలెక్టరేట్ లో ఘనంగా అపర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు



**వైయస్సార్ కడప జిల్లా,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 23 నంది పత్రిక** భగీరథ మహర్షి పట్టుదల, సంకల్పానికి నిలువెత్తు నిదర్శనమని, లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని ఆయన జీవిత సారాంశం తెలుపుతుందని ఇంచార్జి డిఆర్ఓ వేంకటపతి అన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి డిఆర్ఓ వేంకటపతి మాట్లాడుతూ.. ఆశయ సాధన, అకుంఠిత దీక్ష, పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం.. అపర భగీరథ మహర్షి అని కొనియాడారు. మరుగునపడిన చరిత్రకారుల జీవితాలను, మహనీయుల గొప్పతనాన్ని వెలికితీసి వారి ఆదర్శ భావాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారికంగా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయం అన్నారు. భగీరథ మహర్షి మహాజ్ఞాని అని, పరోపకారానికి పెట్టింది పేరని, దీక్షా, సహనానికి ప్రతిరూపమని, ఎంతటి కష్టాన్నినైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే గుణం గల వారిని ఆయన అన్నారు. ఏదైనా పనిని సంకల్పించినప్పుడు అపర భగీరథునితో పోలుస్తారన్నారు. వజ్ర సంకల్పంతో లక్ష్యాలను సాధించాలని...భవిష్యత్ తరాలకు భగీరథ మహర్షి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం కూడా ఆయన బాటలో నడవాలని కోరారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ అపర భగీరథ మహర్షి యొక్క అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఇన్ని సంవత్సరాలు గడిచినా మహనీయులను, గొప్పవారిని మర్చిపోకుండా భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోష దగ్గ విషయమన్నారు. ఎంత కష్టమైన పనినైనా విజయం సాధించడంలో అపర భగీరథ మహర్షికే చెల్లిందని ప్రశంసించారు. పలువురు బీసీ, సగర, సంఘం సభ్యులు మాట్లాడుతూ.. భగీరథ మహర్షి సేవానిరతి గొప్పదని, దేశం గర్వించదగ్గ మహనీయులలో ఆయన ఒకరని కొనియాడారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాగు నీరందించాలనే గొప్ప ఆశయంతో.. నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించి అపర భగీరథుడయ్యారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో మరుగున పడిన మహనీయుల ఆశయాలను, భావాలను ఈనాటి యువతరానికి తెలియజేయాలని.. ఇటువంటి కార్యమాలను చేపట్టడం హర్షణీయమన్నారు. దృఢ సంకల్పం ఉంటే ఎంత కష్టతరమైన పనైనా సాధించవచ్చునని భగీరథ మహర్షిని చరితం ద్వారా మనం నేర్చుకోవాలన్నారు. అంతేకాకుండా.. పట్టుదల, కష్టానికి మారు పేరుగా గుర్తింపబడిన సగర వంశం, ఉప్పర జాతి ఆవిర్భావం, భగీరథ జీవిత సారాంశాన్ని వారు క్షుణ్ణంగా వివరించారు. ముందుగా భగీరథ మహర్షి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ క్రిష్ణ, యాదవ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ యాదవ్, సగర సంఘం సలహాదారు వెంకటయ్య,జిల్లా సగర సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు,జిల్లా ఉప్పర జిల్లా అధ్యక్షులు సానే శ్రీనివాసులు, సగర కమ్యూనిటీ సభ్యులు అనురాధ,వివిధ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రతినిధులు, పలువురు బీసీ, సగర,ఉప్పర కుల సంఘ నాయకులు, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచలింగాల ఎక్సైజ్ చెక్- పోస్ట్ ను తనిఖీ

## డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రొ హిబిషన్ మరియు ఎక్సైజ్ పి శ్రీదేవి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** పంచలింగాల ఎక్సైజ్ చెక్- పోస్ట్ ను తనిఖీ చేసిన డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రొ హిబిషన్ మరియు ఎక్సైజ్ పి శ్రీదేవిడిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రొ హిబిషన్ మరియు ఎక్సైజ్ పి శ్రీదేవి మరియు జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం సుధీర్ బాబు ఆధ్వర్యంలో పంచలింగాల ఎక్సైజ్ చెక్- పోస్ట్ ను తనిఖీ చేసి అక్కడ ఉన్న రికార్డును పరిశీలించి వాహనాల తనిఖీని చేయించి పలు సూచనలు చేయడం జరిగినది.అనంతరం ఎక్సైజ్ శాఖలో పనిచేస్తూ మరణించిన సిబ్బంది యొక్క వారసులు 5 మందికి కారుణ్య నియామక పత్రాలు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ పి శ్రీదేవి మరియు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎం సుధీర్ బాబు అందజేయడం జరిగినది. వారి పేర్లు 1)పోతురాజు చంద్రశేఖర్, 2)ఎం కేదార్నాథ్, 3) క్రాంతి కుమార్ రెడ్డి, 4)సాయి కేశవ్ 5) రవి కుమార్ సింగ్ లకు నియామక పత్రాలు అందజేయడం జరిగినది అనంతరం కర్నూలు మరియు నంద్యాలలో పోస్టింగ్ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం సుధీర్ బాబు అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిశీటెండెంట్ రామకృష్ణారెడ్డి సిఐలు చంద్రహాస్ రాజేంద్రప్రసాద్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గిరి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన వివో ఏ లకు ఉచిత 5+ స్మార్ట్ ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం

## కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన వివో ఏ లకు ఉచిత 5+ స్మార్ట్ ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా కొనసాగుతున్న సందర్భంగా, జిల్లా పరిషత్ కమిటి హాల్ లో కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి కర్నూలు మండల పరిధిలో సేవలు అందిస్తున్న వివో ఏలకు ఉచితంగా 5+ స్మార్ట్ ఫోన్‌లను పంపిణీ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వివో ఏ ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలను వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు అందించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని చెప్పారు. అందులో భాగంగానే ప్రభుత్వం ఈ 5+ స్మార్ట్ ఫోన్‌లను అందిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ ఫోన్‌ల ద్వారా వివో ఏ లు రియల్ టైమ్‌లో సమాచారాన్ని నమోదు చేయడం, ప్రభుత్వ పథకాల వివరాలను త్వరగా అందించడం, ప్రజల సమస్యలను వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయడం వంటి పనులు మరింత సులభంగా చేయగలరని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అందించడానికి ప్రతి ఒక్క వివో ఏ లు సేవలు అందిస్తారని తెలియజేసారు.రాష్ట్ర వ్యాప్తంగా వివో ఏ లకు ఉచిత స్మార్ట్ ఫోన్ లను అందించడం పట్ల ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు కి వివో ఏ లు కృతజ్ఞతలు తెలపడమైనది. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి వర్యులు కృషి చేస్తున్నారని కావున మహిళలు ప్రభుత్వం చేకూర్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పేర్కొన్నారు.ప్రతి ఒక్క వివో ఏలు ప్రజలకు అందుబాటులో ఉండి పని చేసి మహిళల సంక్షేమం కోసం కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ్ , ఏపీఎం శ్రీనివాస గౌడ్, డిప్యూటీ ఎంపీడీవో భరత్ ,సూర్య మండలి మహిళా సమైక్య అధ్యక్షురాలు శ్రీమతి అరుణమ్మ గారు,అధికారులు,స్థానిక కూటమి నాయకులు, అధికారులు, వివో ఏలు పాల్గొన్నారు.



# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రావుస్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

## విద్యార్థులను ఘనంగా సన్మానించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 23 ( నంది పత్రిక )** నంద్యాల స్థానిక రావుస్ జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఫేజ్-2 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, అత్యుత్తమ పర్సంటేజ్ సాధించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను నంద్యాల మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రత్యేకంగా అభినందించి, వారిని ఘనంగా సన్మానించారు. మంత్రి ఫరూక్ గారి చేతుల మీదుగా సన్మానం పొందిన విద్యార్థులు హర్షిత్ (95.4075), ఇష్రత్ సుల్తానా (95.2315), పృథ్వీ రాజ్ (93.9114), రాకేష్ (92.9856) మంజునాథ్ (91.3018), ఒమర్ సాకిబ్ (91.1917), హేమంత్ (90.5754), సుధాకర్ (90.4809) లను మంత్రి ఫరూక్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ వంటి కఠినమైన పరీక్షల్లో నంద్యాల విద్యార్థులు ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణం అన్నారు విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు . నంద్యాల ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను మరియు అత్యాధునిక వసతులను స్థానికంగానే అందిస్తున్న రావుస్ జూనియర్ కళాశాల యాజమాన్యాన్ని ఏఎంవి అప్పారావు , మౌని చంద్ర లను ప్రత్యేకంగా అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ తరగతులు, ఏసీ వసతులతో నూతన భవనాన్ని నిర్మించడం శుభపరిణామం అని అన్నారు . ఇలాంటి విద్యా సంస్థల వల్ల మన ప్రాంత విద్యార్థులు ఇతర నగరాలకు వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే జాతీయ స్థాయి ర్యాంకులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా రావుస్ జూనియర్ కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు మాట్లాడుతూ తమ విద్యార్థుల ప్రతిభను గుర్తించి సన్మానించిన మంత్రి ఫరూక్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఈ విద్యా సంవత్సరం నుండి పద్మావతి నగర్ నందు అన్ని అత్యాధునిక సదుపాయాలతో కూడిన నూతన భవనాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో పూర్తిగా ఏసీ క్లాస్ రూమ్‌లు, డిజిటల్ క్లాస్ రూమ్స్ మరియు అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ ల్యాబ్స్, విశాలమైన గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తున్నట్లు తెలిపారు. రావుస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ మౌని చంద్ర మాట్లాడుతూ నంద్యాల మరియు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన విద్య కోసం దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకూడదన్నదే మా లక్ష్యం అని అందుకే జాతీయ స్థాయి అధ్యాపక బృందంతో అన్ని పోటీ పరీక్షలకు ఇక్కడే శిక్షణ ఇస్తున్నాం అన్నారు . విద్యార్థులు, తల్లిదండ్రులు మా కళాశాలను సందర్శించి, రెండు మూడు రోజులు తరగతులు విని సంతృప్తి చెందిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంజేపీ గురుకుల ప్రిన్సిపాల్ స్రవంతికి సన్మానం

## అభినందించిన తల్లిదండ్రులు అధ్యాపబృందం



**సంగారెడ్డి, పఠాన్ చెరు,ఏప్రిల్ 23** పటాన్ చెరు మండలం చిన్న కంచర్ల గ్రామంలో గల బీసీ గురుకుల,మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల,కళాశాలలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా టీచర్, తల్లిదండ్రుల మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసినందుకుగాను,ఎంజేపీ ప్రిన్సిపా ల్ స్రవంతిని తల్లిదండ్రులు మరియు అధ్యాపక బృందం,ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ బి. స్రవంతి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఉత్తమమైన అధ్యాపక బృందంతో విద్య జరుగుతుందని,విద్యార్థుల కృషి అధ్యాపకుల మార్గదర్శకత్వంతో సహాయ సహకారంతో విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో తల్లిదండ్రుల సహకారంతో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రేఖలక్ష్మి,వార్డెన్ శ్రీధర్, అధ్యాపకులు,దశరథ్, దేవయ్య, అనిల్, శివశంకర్,రాజ్ కుమార్, హుస్సేన్, రాజస్వామి,మాధురి మౌనిక,శ్రీ లక్ష్మి,త్రివేణి,వినయ్ విష్ణు వర్ధన్, హుస్సేన్, క్రాంతి శ్రీకాంత్, నర్సింలు,ప్రశాంత్, మహేందర్, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ ,డీజిల్ కృతిమ కొరతను నివారించాలి



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 23 . (నంది పత్రిక ):** నంద్యాల పట్టణంలో యుద్ధం పేరుతో పెట్రోల్ డీజిల్ ధరలను పెంచే కుట్రలో భాగంగా కృత్రిమ కొరతను అధికారులు నియంత్రించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నంద్యాలపట్టణ పరిసరాల్లో ఉన్న పెట్రోల్ బంకుల్లో డీజిల్ కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని పెట్రోల్ బంకుల వద్ద తమ వాహనాలను క్యూలో ఉంచి మండే కొలిమిలా ఉన్న ఎండల్లో ఒక్క లీటర్ పెట్రోల్ కోసం దాదాపుగా రెండు గంటలు ఎండలో పడిగాపులు గాసిన దొరకడం లేదనీ చివరికి పెట్రోల్ బంక్ యజమానులు నో స్టాక్ బోర్డు పెట్టి ప్రజలను తీవ్రంగా నిరాశకు గురి చేస్తున్నారనీ ఆరోపించారు.కొన్ని పెట్రోల్ బంకులలో ముందస్తుగా పెట్రోల్ డీజిల్ స్టాగ్ ను ఇతర ప్రాంతాలకు ట్యాంకుల ద్వారా తరలించి రేట్లు పెంచేందుకు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని పెరిగిన పెట్రోల్ డీజిల్ తో పాటు సామాన్య మధ్య తరగతి ప్రజలు నిత్యావసరాల సరుకుల ధరలు కూడా పెరిగేందుకు అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు డీజిల్ పెట్రోల్ కొరత వస్తుందని చెప్పిన బూటకపు అబద్దాలతో పెట్రోల్ డీజిల్ కొరతలేదని ప్రజల్ని మభ్యపెట్టి మోసం చేస్తున్నారని ఎన్నికల్లో డబల్ ఇంజన్ సర్కార్ అని నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచుతామని ప్రజలకు మభ్యపెడుతున్నారని జిల్లా కలెక్టర్ కొరతా లేదని అంటున్నారే గాని వాటి వివరాలు తెలుసుకోని పెట్రోలు డీజలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రయత్నించాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కృత్రిమ కొలతను సృష్టించే వారిపై తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

# బేతంచెర్ల వెటర్నరీ ఎడి గా రామ సుబ్బా రెడ్డి నియామకం.



**బేతంచెర్ల ఏప్రిల్ 23 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణం లోని పశు వైద్య శాలకు సహాయ సంచాలకులుగా డాక్టర్ రామ సుబ్బా రెడ్డి ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు గురువారం పదవీ భాద్యతలు చేపట్టారు. ఈయన ప్యాపిలి మండలం హుసేనాపురం గ్రామము నందున్న గొర్రెల పెంపక దార్ల శిక్షణా కేంద్రం లో పని చేసేవారు. బేతంచెర్లలో పనిచేసిన డాక్టర్ మాధవి డిప్యుటీషన్ మీద ప్యాపిలి మండలం హుసేనాపురం గ్రామములో గల గొర్రెల పెంపక దారుల శిక్షణా కేంద్రమునకు బదిలీ అయ్యారు.

# చలివేంద్రాలు ఏర్పాటు చేస్తేనే పజలకు ఉపశమనం..




**మర్రిపాడు ఏప్రిల్ 23నంది పత్రిక :** వేసవి ప్రారంభంలోనే ఎండలు మండిపోతుండటంతో మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండల కేంద్రానికి వచ్చే కూలీలు, ప్రయాణికులు, గ్రామీణ ప్రజలు తాగునీటి కోసం అల్లాడే పరిస్థితినెలకొంది. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో మండల కేంద్రానికి రావాల్సిన పరిస్థితి ఉన్న వారంతా దాహంతో ఇబ్బందులు పడుతున్నారు.కొంతమంది ప్రయాణికులు తాగునీటి కోసందుకాణాల పై ఆధారపడాల్సి వస్తోందని,మరికొందరు దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు పది రూపాయలు ఖర్చు పెట్టి నీళ్లు కొనలేక మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చలివేంద్రాలు ఏర్పాటు చేస్తేనే ప్రజలకు ఉపశమనం కలుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు, చిన్నపిల్లలు, కూలీలు ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిసంవత్సరం ఇదే సమయంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించే స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ఈసారి కనిపించకపోవడం గమనార్హం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలోని కీలక ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలుకోరుతున్నారు .గ్రామపంచాయతీలు,దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి కనీస తాగునీటి సదుపాయాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి విషయంలో నిర్లక్ష్యం తగదని, వెంటనే చర్యలు తీసుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేస్తేనే ప్రజలకు ఉపశమనం కలుగుతుందని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేస్తానని బెదిరించడం శ్రీ మఠం కు తగదు

### జనసేన పార్టీ ఇంచార్జ్ ,రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమీటీ రాష్ట్ర అధ్యక్షులు , బి. లక్ష్మన్న



**మంత్రాలయం , ఏప్రిల్ 23 :-** మండల కేంద్రమైన మంత్రాలయం లోని అంగన్వాడి స్కూలు, ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేస్తానని బెదిరించడం రాఘవేంద్ర స్వామి మఠం యాజమాన్యానికి తగదని మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ , రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న అన్నారు. గురువారం మంత్రాలయంలో ప్రభుత్వ కార్యాలయాలు , అంగన్వాడీ స్కూలను కాపాడాలన్ని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా తహశీల్దార్ కార్యాలయం నుండి రాఘవేంద్ర కూడలి మీదుగా రాఘవేంద్రస్వామి మఠం ముఖద్వారం వరకు జనసేన పార్టీ నాయకులు , పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ చేసి , రాఘవేంద్ర కూడలిలో మానహారం నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం లోని పరిసర ప్రాంతాలలో రాఘవేంద్ర స్వామి మఠం భూములే ఉన్నాయని , ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాలు అయితేనేమి, అంగన్వాడి స్కూల్స్ అయితేనేమి పక్క భవనాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. ఈరోజు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం యాజమాన్యం అంగన్వాడి స్కూలుకు, ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేస్తామని వారిని బెదిరించడం జరిగింది ,రాఘవేంద్ర స్వామి మఠం యాజమాన్యం ప్రజలకు మంచి చేయాలి కానీ ఇలా ఉన్న వాటిని ఖాళీ చేసి పొమ్మని చెప్పడం సబబుకాదన్నారు. సంస్కృత పాఠశాల ఎదురుగా పశువుల ఆసుపత్రి ఉండేదని ,దానిని కూడా తొలగించారని , ఎంఈఓ కార్యాలయాన్ని కూడా రాఘవేంద్ర స్వామి మఠం యాజమాన్యం వారు ఖాళీ చేయండి లేదా ఆఫీస్ కు తాళాలు ఇస్తాము అని చెప్పడం జరిగిందని , మంత్రాలయం గ్రామ ప్రజల యొక్క బాగోగులు చూసి, ప్రజల కొరకు, స్కూల్ విద్యార్థుల కోసం ,కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అంగన్వాడి బడిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత రాఘవేంద్ర స్వామి మఠం యాజమాన్యంపై ఉందని ఆయన గుర్తు చేశారు.మంత్రాలయంలో లా అండ్ ఆర్డర్ గాని, అభివృద్ధి కార్యక్రమాలు గాని పరిరక్షించాల్సిన బాధ్యత రాఘవేంద్ర స్వామి మఠం యాజమాన్యానికి ఉందని వారికి మీ ద్వారా విన్నవించుకుంటున్నానని సమావేశంలో తెలిపారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ప్రభుత్వ సంస్థలు కాపాడాలన్ని డిమాండ్లు కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ జనార్దన్ రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దకడూబురు మండల అధ్యక్షులు జి బజార్ అప్ప, కోసిగి జనసేన పార్టీ మండల అధ్యక్షులు సి వీరారెడ్డి, మంత్రాలయం జనసేన పార్టీ మండల అధ్యక్షులు బివి రవిచంద్ర, చంద్ర, నాగరాజ్, భీమన్న, రంగస్వామి, రమేష్, రామాంజి, మహేష్, జగదీష్, నరసన్న, నారాయణ, రాగు, గిడ్డయ్య, ఏసోబు, ఈరన్న,హనుమన్న, లింగప్ప, పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకులు బూదురు లక్ష్మికాంత్ రెడ్డి ని పరామర్శించిన పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం , ఏప్రిల్ 23,** మంత్రాలయం మండలం టిడిపి సీనియర్ నాయకులు బూదురు లక్ష్మికాంత్ రెడ్డి అనారోగ్యంతో కర్నూలు ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పోందుతున్నారు .విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి గురువారం హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ తో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో బాపురం సుధీర్ రెడ్డి, మాధవరం అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మఠంలో వీరశైవ లింగాయత్ చైర్ పర్సన్ తుల్జాపూర్ స్వప్న




**మంత్రాలయం , ఏప్రిల్ 23, :-** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ తుల్జాపూర్ స్వప్న గురువారం వచ్చారు. ఆమెకు వీరశైవ లింగాయత్ జంగమహేశ్వర్ల సంఘం స్వాగతం పలికారు. ముందుగా ఆమె మంచాలమ్మ ను దర్శించుకొని , ప్రత్యేక పూజలు మంగళహారతులు ఇచ్చారు. మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం పాత ఊరిలో ఉన్న రామలింగేశ్వరుడికి జలాభిషేకం చేశారు. లింగాయతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వారి వెంట శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యురాలు సుజాత , ఆడిటర్ శంకర్, మాంచాలమ్మ పూజారి చంద్ర గౌడ్, టెంకాయల బసవరాజ్, పాండు, బండి మల్లి, బిచ్చల రమేష్, పరమేష్ గౌడ్, తెలుగుదేశం పార్టీ సాధికార కమిటీ సభ్యుడు కన్నె జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి మోటార్ కు మరమ్మతులు



**మంత్రాలయం , న్యూస్ :-** మంత్రాలయం మండల పరిధిలోని చెట్నెహళ్ళి గ్రామంలోని నది ఒడ్డున ఉన్న నీటి మోటర్ గత కొన్ని రోజులుగా చెడిపొయింది. ఈ విషయాన్ని గ్రామ టీడీపీ నాయకులు టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలు మేరకు గ్రామ టీడీపీ నాయకులు , మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ గురువారం నీటి మోటార్ కు మరమ్మతులు చేయించారు. అనంతరం మోటార్ ఆన్ చేసి నీటి విడుదల చేశారు. గ్రామ ప్రజలు కొన్ని రోజులుగా నీటి సమస్య తో ఇబ్బందులు పడేవారని ఈ రోజు తో గ్రామస్తులకు కొంత వరకు నీటి పరిష్కారం అయిందని ఆయన తెలిపారు.

## మహానంది మండలంలో 51 హెక్టార్ల అరటిపంట నష్టం



**మహానంది ఏప్రిల్ 23 (నంది పత్రిక):-** మహానంది మండలంలో బుధవారం సాయంత్రం అకాల వర్షం,భారీ ఈదురు గాలులకు 51 హెక్టార్ల అరటిపంట దెబ్బతిన్నట్లు ఉద్యానశాఖ అధికారి బి.హరేంద్ర తెలిపారు.గురువారం మహానంది మండలం తిమ్మాపురం, బుక్కాపురం, తమ్మడపల్లె గ్రామాలలో ఈదురు గాలులకు దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించారు.మండలంలో 51 హెక్టార్ల విస్తీర్ణం(127 ఎకరాలు)లో అరటి పంట దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందన్నారు.వివోఏ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## సెన్సెస్ 2027 పోటీలలో విజేతలకు బహుమతుల పంపిణీ



**మద్దిపాడు ఏప్రిల్ 23నంది పత్రిక :** జనగణన 2027 అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు చిలకపాడు ఉన్నత పాఠశాల నందు జరిగిన కార్యక్రమంలో మద్దిపాడు మండల తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని బహుమతులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు.అనంతరం వేసవి సెలవులలో ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డా.మారుతి కేశవ్ కుమార్ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులకు నోటీసులు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 23:** బండి ఆత్మకూరు లోని రెండు పెట్రోల్ బంకులకు ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట శివ నోటీసులు జారీ చేయమని తాసిల్దార్ పద్మావతమ్మకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం మధ్యాహ్నం లోని మండల కేంద్రంలోని రెండు పెట్రోల్ బంక్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెట్రోల్ బంకులో సిబ్బంది ప్రవర్తన మౌలిక వసతులు సరిగా లేకపోవడంతో ఆర్డిఓ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ పద్మావతమ్మను ఆర్డిఓ ఆదేశించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో పెట్రోల్ కొరత ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు పెట్రోల్ బంకులను పరిశీలించారు. పెట్రోలు సమృద్ధిగా ఉండటంతో వినియోగదారులు ఆందోళన చెందవద్దని ఆర్డిఓ స్పష్టం చేశారు.

## శ్రీశైలం దేవస్థానంలోహుండీల లెక్కింపు



**శ్రీశైలం ఏప్రిల్ 23(నంది పత్రిక)**(23.04.2026 ) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.4,83,22,554/- లు నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 33 రోజులలో (21.03.2026 నుండి 22.04.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 162 గ్రాముల 200మిల్లీగ్రాముల బంగారు, 4కేజీల180 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 144 - యుఎస్ఏ డాలర్లు, 9870 శ్రీలంక రూపి, 90 యు.ఎ.ఇ దిర్హమ్స్, 120 - సౌదీరియాల్స్, 20 ఇంగ్లాండు పౌండ్స్ , 151 మలేషియా రింగిట్స్ , 25 ఆస్ట్రేలియా డాలర్లు, 30 - యూరోలు, 25 కెనడా డాలర్లు, 1 కువైట్ దినార్, 30 న్యూజిలాండ్ డాలర్లు మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమములో పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు హుండీ లెక్కింపు పర్యవేక్షణలో పాల్గొన్నారు. హుండీల లెక్కింపులో సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.





## రిటైర్డ్ వీఆర్ఓ బయన్న జనార్దన్ రెడ్డి మృతి



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 23 (నంది పత్రిక):** వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం, పోరుమామిళ్ల గ్రామానికి చెందిన రిటైర్డ్ వీఆర్ఓ బయన్న జనార్దన్ రెడ్డి ఈరోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ వార్త తెలిసిన వెంటనే మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అక్కడికి చేరుకుని పార్తివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనార్దన్ రెడ్డి తనకు వరుసకు చిన్నాన్నవుతారని తెలిపారు. వీఆర్ఓగా పనిచేసిన సమయంలో సౌమ్యంగా, అందరికీ అందుబాటులో ఉంటూ మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి అని గుర్తుచేశారు. చింతలపల్లి గ్రామంలో జన్మించిన జనార్దన్ రెడ్డి, తరువాత పోరుమామిళ్లలో స్థిరపడి స్వగృహంలో నివసిస్తున్నారు. ఆయన మృతికి స్థానికులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జనార్దన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## పాండురంగ విఠలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో

### అన్న ప్రసాద వితరణకు రూ. లక్ష రూపాయలు



**కోవెలకుంట్ల ఏప్రిల్ 23నందిపత్రిక** కోయిలకుంట్ల పట్టణములో కొలువైన శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో గుడి వద్ద అన్న ప్రసాద వితరణకు కోవెలకుంట్లకు చెందిన పోరెడ్డి సునిచ్చల్ రెడ్డి లక్ష రూపాయల ధనాన్ని వితరణగా అందజేశారు. 5-05-2026 అనగా రథోత్సవం రోజు శ్రీ పాండురంగ స్వామి గుడి దగ్గర అన్నప్రసాద వితరణకు మొత్తాన్ని గురువారం ఈ శ్రీ పాండురంగ స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు కోవెలకుంట్ల సహకార సంఘం చైర్మన్ గువ్వల సుబ్బారెడ్డి , గుద్దేటి వెంకటసుబ్బారెడ్డి ( గుండయ్య), కరిమద్దుల లక్ష్మి నాగేంద్రబాబు, నరసింహమూర్తి, వేణుగోపాల్ నాయుడు, కమిటీ సభ్యులకు అందజేశారు.

## భగీరథ మహర్షి అందరికీ ఆదర్శం

### నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు



**కర్నూలు నంది పత్రిక.....** భగీరథ మహర్షి మానవజాతికి ఆదర్శప్రాయుడని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. గురువారం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, కఠోర దీక్షతో గంగను భువికి తెచ్చిన మహనీయుడని మేనేజర్ కొనియాడారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, సిబ్బంది సరళమ్మ, పాల్గొన్నారు.

## కర్నూల్ టు కొత్తకోట విద్యార్థి బస్సు ను కొనసాగించాలి

### కాంగ్రెస్ పార్టీ కోడుమూరు ఇంచార్జ్ అనంతరత్నం మాదిగ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** గురువారం ఉదయం 11 గంటలకు కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనంతరత్నం మాదిగ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్ మాజీ ఉపాధ్యక్షుడు రియాజ్ భాషా కర్నూల్ 48 వార్డ్ ఇంచార్జ్ షేక్ షబ్బీర్ మూడో వార్డు ఇన్చార్జ్ జావిద్ భాష మరియు డిగ్రీ విద్యార్థి విద్యార్థినీలు కలిసి కర్నూల్ ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు కి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా అనంతరత్నమ్ మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వం స్కూళ్లకు ఎండాకాలం సెలవులు ప్రకటించడంతో విద్యార్థి బస్సు సర్వీసును నిలిపివేస్తామని ఆర్టీసీ అధికారులు చెప్పడంతో డిగ్రీ విద్యార్థులు బెంబేలెత్తారు కావున ప్రభుత్వము డిగ్రీ విద్యార్థులకు సెలవులు ప్రకటించేంతవరకు డిగ్రీ విద్యార్థుల కోసం కర్నూల్ టూ కొత్తకోట విద్యార్థి బస్సు సర్వీస్ ను మే 10వ తారీకు వరకు కొనసాగింప చేయాలని ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాస రావు తో మాట్లాడారు ఎందుకు ఆర్ ఎం ఓ శ్రీనివాసరావు స్పందిస్తూ మే 10వ తారీకు వరకు విద్యార్థి బస్సు సర్వీసును కొనసాగింప చేసి విద్యార్థులకు ఎటువంటి ఆటంకం లేకుండా చేస్తామని చెప్పారు ఇందుకు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ఎంవోకు అభివందనములు తెలియజేశారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

**మద్దిపాడు ఏప్రిల్ 23నంది పత్రిక :** నందవరం ఆదర్శ పాఠశాల నందు ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించడం జరిగింది.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ నందు మండల టాపర్ గా నిలిచిన కలిశెట్టి జ్ఞాపిక,బైపీసీ గ్రూపు నందు మండల ప్రథమ స్థానం పొందిన షారోన్,జూనియర్ ఇంటర్ నందు మండల స్థాయి ప్రథమ స్థానం స్థానం పొందిన వర్షిత,బైపీసీ నందు మండల ప్రథమ స్థానం పొందిన సంధ్య లను మరియు సీనియర్ ఇంటర్ సీఈసీ గ్రూపు నందు నందు కళాశాల ప్రథమ స్థానం పొందిన వేమన,జూనియర్ ఇంటర్ సీఈసీ లో కళాశాల ప్రథమ స్థానం పొందిన జెస్సీ లను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు,ఫలితాల సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులకు మరియు సహకరించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడ్వాన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కౌన్సిలింగ్ అండ్ హ్యూమన్ రిలేషన్ డైరెక్టర్ టైటస్ నిర్మల్ కుమార్ ఎంపీసీ గ్రూపు నందు గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యుత్తమ మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన కలిశెట్టి జ్ఞాపిక ను అభినందించి రూ.1000 నగదు బహుమతి అందజేశారు.అనంతరం విద్యార్థులకు డ్రగ్ అడిక్షన్ వలన కలిగే అనర్థాలను జిల్లా యూత్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి మహిళ ఆర్థిక విప్లవం సాధించాలి : పిడి



**శిరివెళ్ల : (నంది పత్రిక)** పొదుపు గ్రూపులలో ఉండే ప్రతి మహిళ ఆర్థిక విప్లవం సాధించాలని నంద్యాల జిల్లా వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో 2026 - 27 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి జీవనోపాధి ఆర్థిక ప్రణాళిక విధానాన్ని గురువారం ప్రాజెక్టు డైరెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శిరివెళ్ల మండలానికి సంబంధించిన శాంతి వివో లోని ప్రియాంక గ్రూప్, ఝాన్సీ వివో లోనికి ముంతాజ్ గ్రూప్, తదితర గ్రామ ఐక్య సంఘాల మహిళలకు సామాజిక ఆర్థిక చైతన్యం గురించి మెరుగైన జీవన విధానం గురించి వివరించారు. చిన్నపాటి పొదుపు అభివృద్ధికి మలుపు అని పొదుపు మహిళల మెరుగైన జీవన విధానం కోసం ప్రవేశపెడుతున్న ఆర్థిక రుణాలను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఆర్థిక అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బివల్ ఏపిఎం ఎల్లయ్య, స్థానిక ఏపిఎం రాజశేఖర్ రెడ్డి వెలుగు సీసీలు వివోఏలు ఈనారీలు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజీల్ కోసం బంకుల వద్ద వాహనదారుల క్యూలు

### కోవెలకుంట్ల, బనగానపల్లె పట్టణాల్లో వాహనదారుల ఇబ్బందులు




**బనగానపల్లె ఏప్రిల్ 23నందిపత్రిక** బనగానపల్లె, కోవెలకుంట్ల పట్టణాల్లోని పెట్రోల్ బంకుల్లో ఇందనం కొరత ఏర్పడడంతో వాహనదారులు డీజీల్, పెట్రోల్ కోసం బంకుల వద్ద క్యూ లు కడుతున్నారు. గురువారం కోవెలకుంట్ల ఆర్ కే, పాండురంగ ధియేటర్ వద్దనున్న బంకు ల వద్ద వాహనదారులు క్యూలు కట్టారు. పట్టణానికి సమీపంలో తాలూకా ఆఫీస్ వైపు ఉన్న బంకు లో ఏకంగా నో స్టాక్ బోర్డు పెట్టారు.బనగానపల్లె లో అదే పరిస్థితి వాహనదారులు రద్దీగా ఉండే సర్కిల్ లో ఉన్న బంకు లో వాహనదారులు పెట్రోల్, డీజీల్ కోసం క్యూలు కట్టారు.

**ఇందన కొరతను తీర్చాలి.. సీపీఐ** ఇందన కొరత వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు సమస్య పై స్పందించి ఇందనం కొరతను తీర్చి వాహనదారుల ఇబ్బందులు తీర్చాలని బనగానపల్లె సీపీఐ మండల కార్యదర్శి శివయ్య అన్నారు

## ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ఫలాలు : కల్లూరి శకుంతలమ్మ



**శిరివెళ్ల.. (నంది పత్రిక)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ పాలనలో ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ గారి పర్యవేక్షణలో ప్రతి విద్యార్థికి విద్యా ఫలాలు చక్కగా అమలవుతున్నాయని నంద్యాల జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో వేసవి సెలవులు శుక్రవారం నుండి ప్రారంభం అవుతున్నాయని ఈ సెలవులను ప్రతి విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వినోదంతో పాటు విజ్ఞానాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు. గడిచిన విద్యా సంవత్సరంలో ప్రతిభాపాటవాలు సాధించిన చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు అందించి రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించి వేసవి సెలవులలోనే చదువుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలని కల్లూరి శకుంతలమ్మ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నీటి సంఘం ఉపాధ్యక్షులు చింతకుంట్ల బూసిరెడ్డి, కల్లూరి శేష ఓబులరెడ్డి , శ్రీనివాసులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఆర్థిక సాయం



**మంత్రాలయం , ఏప్రిల్ 23,** :-మండల కేంద్రమైన మంత్రాలయంలోని జిల్లా ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు లక్ష్మయ్య , వినయ్ , నరసింహులు జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ప్రయాణ ఖర్చులు నిమిత్తం వైఎస్ఆర్సిపి నాయకులు , రియల్ ఎస్టేట్ వ్యాపారి బొంబాయి శివ తన వంతు సహాయం కింద గురువారం రూ. 5వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలలో విజయం సాధించి, గ్రామానికి , పాఠశాలకు తల్లిదండ్రులకు మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ఆయనకు శాలువ పూలమాలలు వేసి సన్మానించారు.

## లింగాపురంలో పోషణ పక్వాడ పక్షోత్సవాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 23:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం పోషణ పక్వాడ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి మాట్లాడుతూ పసి పిల్లలకు తొలి ఆరు సంవత్సరాలు అత్యంత కీలకమని పిల్లలు నిరంతరం సంభాషణ ప్రేమాభిమానాలను తల్లిదండ్రులు అందించాలని సూచించారు. పిల్లల ఆరోగ్యమే భవిష్యత్తుకు బలం చేకూరుతుందని అన్నారు. జంక్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ పిల్లల ఆరోగ్యానికి సాంప్రదాయ బద్ధకమైన ఇంటి ఆహారాన్ని అందించాలని అన్నారు. పసిపిల్లలకు చరవాణిలకు దూరంగా ఉంచాలని, అధిక స్క్రీన్ టైమింగ్ వల్ల పిల్లల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతుంది అన్నారు. వాటి బదులు పాటలు సంభాషణలు కథల ద్వారా పిల్లలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తాయని, ఈ విషయాన్ని గుర్తించుకొని పిల్లల తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. మొదటి రెండు సంవత్సరాల్లో 80 శాతం మెదడు అభివృద్ధి చెందుతుందని, ఇందుకు పునాది అంగన్వాడి కేంద్రాలేనని అన్నారు. పోషణ పక్వాడా కేంద్రాల ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కోటేశ్వరి ఎంపీడీవో గాయత్రి, డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సూర్యకుమారి, కోమలి, వినోలియ,రమాదేవి, అంగన్వాడీ టీచర్లు బాలమ్మ, రుక్సాన,ఆనందమ్మ, సునీత, వసంత,రవణమ్మ, రేష్మ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## వడదెబ్బపై అవగాహన: డాక్టర్ ఆంజనేయులు నాయక్:



**శిరివెళ్ల:- (నంది పత్రిక)**23వ తేదీ గురువారం నాడు స్థానిక ఆసుపత్రి నందు డాక్టర్ ఆంజనేయులు నాయక్ ఆరోగ్య సిబ్బందికి వడదెబ్బపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ ఎండకు తిరగడం వలన శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ సరిగా పనిచేయకపోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత అమాంతం పెరిగి పోతుందని సాధారణంగా పెద్దవారిలో గాలి సరిగా ఆడని ప్రదేశాల్లో నివాసం ఉండే వారిలో ఎక్కువగా ఎండలో తిరిగే వారిని ప్రభావితం చేస్తుందని తెలిపారు .వేసవికాలంలో పెరిగే ఉష్ణోగ్రత వల్ల శరీరం ఎదుర్కొనే ప్రధాన ఆరోగ్య సమస్య వడదెబ్బ మరియు డిహైడ్రేషన్ అని తెలిపారు .దీని గురించి పూర్తి అవగాహన కలిగి ఉండడం వల్ల ప్రాణాపాయము నుండి రక్షించుకోవచ్చని తెలిపారు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే వడదెబ్బ ప్రాణాంతకం కావచ్చు అని తెలిపారు. శరీర ఉష్ణోగ్రత 104 మరియు 106 డిగ్రీలకు పెరిగితే వడదెబ్బకు గురైనట్లు గుర్తిస్తామని తెలిపారు జ్వరము వాంతులు విరోచనాలు తల తిరగటం నీరు శాతం లోపించి డిహైడ్రేషన్ కావడం మరియు శ్వాస వేగంగా ఉండడం హార్ట్ రేటు పెరగడం తీవ్రంగా చెమట పట్టడం అలసట మూత్రము పచ్చగా రావడం ఉంటుందన్నారు 3 నుండి నాలుగు లీటర్ల నీరు కచ్చితంగా తీసుకోవాలని కొబ్బరినీళ్లు మజ్జిగ మరియు ఎలక్ట్రోలైట్స్ తీసుకోవాలని తెలిపారు వడదెబ్బ నుండి రక్షణ కొరకు మధ్యాహ్నం 11 నుండి 4 గంటల వరకు ఎండలో బయట తిరగరాదని ,దాహం వేయకపోయినా చాలా నీరు త్రాగాలని మజ్జిగ కొబ్బరి నీళు శ్రేష్టమని బయటికి వెళ్లినప్పుడు టోపీ రుమాలు లాంటివి ధరించాలని ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలలు తెరిచే వరకు మరియు వృద్ధులు గర్భవతులు బాలింతలు ఎండ తీవ్రత ఉన్నప్పుడు బయటకు పోరాదని తెలిపారు. వేసవికాలంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని డీహైడ్రేషన్ ను అరికడుతుందని శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుందని తెలిపారు ఇది సురక్షితమైనదనీ పిల్లలనుండి వృద్ధుల వరకు ఎవరైనా వాడవచ్చు అని తెలిపారు. సిబ్బంది గృహ సందర్శన సమయంలో ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి పిహెచ్ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవి కిషోర్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, ఇతర నిర్మాణ పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యత విషయంలో రాజీపడకూడదు

### ఆదోని డివిజన్ లో రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఏపిఎంఎస్ఐడిసి తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులు వారికి కేటాయించాల్సిన నిర్మాణ పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయడంతో పాటు, నాణ్యత విషయంలో రాజీపడకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఏపిఎంఎస్ఐడిసి, ఏపిఈడబ్ల్యూఐడిసి తదితర శాఖలు చేపడుతున్న సివిల్ పనుల పురోగతి, క్వాలిటీ కంట్రోల్ అంశాల పై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి కు సంబంధించి మొత్తం 1886.517 కి.మీ ఉండగా, గత ఏడాది 132 కి.మీ లక్ష్యంగా పెట్టుకోగా, అందులో 123.56 కి.మీ మేరకు కొత్తగా నిర్మించిన, పునరుద్ధరించిన రోడ్డు పనులను పూర్తి చేసి సుమారు 93% పనులను పూర్తి చేశారన్నారు. ఈ ఏడాది కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ -2 కింద 156.93 కి.మీ మేరకు కొత్తగా నిర్మించిన, పునరుద్ధరించిన రోడ్డు పనులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారనీ వాటిని నిర్దేశించిన సమయంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు. గత ఏడాది ఆదోని డివిజన్ లో 67 కి. మీ మేరకు కొత్తగా నిర్మించిన, పునరుద్ధరించిన రోడ్డు పనులను పూర్తి చేశామని, ఈ ఏడాది కూడా నిర్దేశించుకున్న లక్ష్యాల్లో కూడా ప్రత్యేక దృష్టి ఆదోని డివిజన్ మీద పెట్టామన్నారు. రోడ్లమీద బ్లైండ్ కర్వ్ ఉన్న చోట బుష్ క్లియరెన్స్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ రాజ్ కు సంబంధించి గ్రామ పంచాయతీ భవనాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పనులను సెప్టెంబర్ లోపు పూర్తి చేయాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఆదేశించారు. సైట్ క్లియరెన్స్‌కు సంబంధించి ఏవైనా పెండింగ్ సమస్యలు ఉంటే, వాటిని వచ్చే సోమవారం లోపు పరిష్కరించుకోవాలన్నారు. నాబార్డ్ కింద జరుగుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు.ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించి జల్ జీవన్ మిషన్ కింద 300 పనులు పూర్తి అయ్యామని, ప్రస్తుతం 107 పనులు పురోగతిలో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలలో 2,260 యూనిట్లకు గాను 104 పూర్తయ్యాయని, 690 పనులు పురోగతిలో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్స్ కింద పనులను వేగవంతం చేయాలని, అలాగే విద్యార్థులు తిరిగి వచ్చేలోపు (జూన్ నాటికి) హాస్టళ్లలో త్రాగునీటి సౌకర్యాలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు.ఏపీఎంఎస్ఐడీసి కు సంబంధించి క్రిటికల్ కేర్



బ్లాక్ యూనిట్ లో ఆక్సిజన్ పైప్‌లైన్, లిఫ్ట్ సౌకర్యం పనులు మే 31 వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. తదనంతరం క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గర్ల్స్, బాయ్స్ హాస్టల్ లో గుర్తించిన టాయిలెట్, తదితర సమస్యలు కూడా జూన్ చివరి నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఈ డబ్ల్యూ ఐ డి సి కింద జరుగుతున్న పనులలో కూడా పురోగతి తీసుకొని రావాలన్నారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ ప్రభాకర్ రెడ్డి, ఏపీఎంఎస్ఐడీసి ఎస్ఈ ఇంద్ర, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులలో జాగ్రత్తగా ఉండాలి




**మహానంది ఏప్రిల్ 23 (నంది పత్రిక):-** విద్యార్థులు వేసవి సెలవులలో బావులు,కుంటలు,కాలువలు,వాగులు దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని మండల విద్యాధికారులు రామసుబ్బయ్య,విజయ్ కుమార్ లు అన్నారు.గాజులపల్లె గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 5 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక విద్యార్థి దశ ఎంతో అమూల్యమైనదన్నారు.విద్యతోనే మనకు విలువ వస్తుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం 10 గంటల తర్వాత నుండి సాయంత్రం 6 గంటల వరకు బయటకు రాకూడదన్నారు. సెలవులలో ఇంటిదగ్గర పుస్తకాలను చదవాలని వారు తెలియజేశారు.ఇటీవల పదవీ విరమణ పొందిన హెచ్ ఎం ఐజయ్య సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బన్న ఉపాధ్యాయులు సికిందర్ ,సుజాత, శాంతి,కమలా,ఐఈఆర్టిలు హైమావతి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.




## మండల కేంద్రం రుద్రవరంలోకి నడవని ఆర్టీసీ బస్సులు

### ఇబ్బందుల్లో ప్రయాణికులు



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 23 (నంది పత్రిక):** మండల కేంద్రం రుద్రవరంలోని అమ్మవారి శాల 4 రోడ్లకూడలికి ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్దమ్మ జాతర ముగిసి మూడు రోజులు అవుతున్న నంద్యాల ఆర్టీసీ అధికారులు బస్సులు నడపకపోవడంతో గ్రామానికి దాదాపు 2 కిలోమీటర్ల దూరంలో ఆర్టిసి బస్సులను నిలుపుతూ ఉండడంతో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, వృద్ధులు, మహిళలు, ప్రయాణికులు ఎండలో నడిచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ అధికారులు బస్సులను అమ్మవారి శాల నాలుగు రోడ్ల కోడలికి నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.



## మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా గంగా పుష్కరోత్సవం



**మహానంది ఏప్రిల్ 23 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో వైశాఖ శుద్ధ సప్తమి సందర్భంగా వైభవంగా గంగా పుష్కరోత్సవం నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మహానంది క్షేత్రంలోని నందితీర్థం (రుద్రగుండం కోనేరు)లో విశేష పూజలు నిర్వహించారు.ముందుగా రాజగోపుర మండపంలో గణపతి పూజ,పుణ్యాహవాచనం చేసి గంగాదేవికి షోడశ ఉపచారాలు నిర్వహించి సాదరంగా ఆహ్వానించారు.తదుపరి లోపలి కోనేరులో పంచామృతాలు,వివిధ చూర్ణములు,పసుపు,కుంకుమ,గంధము,విభూతి, పన్నీరు, పుష్పములు మొదలగు పరిమళ ద్రవ్యాలతో అభిషేకం చేసి అలంకార హారతులు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో గంగాదేవితో కలిసి సంకల్పస్నానాలను లోకకళ్యాణార్థం నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు.అనంతరం శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకార్చన పూజలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రభుత్వ పథకాలుప్రజలకు వేగంగా చేరవేయడంలో ఈ ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

### గ్రామ సంఘాల సహాయకులకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 23 నంది పత్రిక** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రామ సంఘాల సహాయకులకు 5+ స్మార్ట్ ఫోన్లు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ పాలనలో సాంకేతికతను జోడించి, పేదరిక నిర్మూలన దిశగా అడుగులు వేయడంలో భాగంగా వి.ఓ.ఏ లకు ఆధునిక 5జీ స్మార్ట్ ఫోన్లను ప్రభుత్వం అందిస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వేగంగా చేరవేయడంలో ఈ ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసేందుకు కట్టుబడి ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ విజయ గోపాల్, ఆరు మండలాల ఏపీఎం లు, సీసీ లు, విఒఎ లు తదితరులు పాల్గొన్నారు.

## జన గణనపైమూడు రోజులు శిక్షణ



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 23 (నంది పత్రిక):** జన గణన సర్వేపై మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ అధికారులు తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో మూడవ బ్యాచ్ మొదటిరోజు 2027 జన గణన సర్వేపై ట్రైనర్లు సయ్యద్ ఇద్రుస్ భాష, నరసింహయ్యలు శిక్షణకు హాజరైన ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్ల కు కుటుంబాల గుర్తింపులో భాగంగా విధి విధానాల పై శిక్షణను ఇచ్చారు.

## 'బడిబాట'తో విద్యార్థుల నమోదు పెంపుకు ఉపాధ్యాయుల కృషి




**వెలుగోడు, ఏప్రిల్ (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని స్థానిక ఎంపిపి స్కూల్ ఆధ్వర్యంలో 'బడిబాట' పేరుతో విస్తృతంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు గాంధీనగర్ లో విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి, విద్యార్థినీ విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, ప్రాథమిక వసతులు, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు వంటి పథకాల గురించి ఉపాధ్యాయుల తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ వేదికగా నిలుస్తాయని వారు అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలకంతేశ్వరం రెడ్డి మాట్లాడుతూ, ప్రతి బాలబాలికకు విద్య అందించాలనే లక్ష్యంతో 'బడిబాట' కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని, విద్యార్థుల నమోదు పెంపుకు కృషి చేస్తున్నారు. అలాగే ఐ టి డి పి ముజీబ్ పాల్గొన్నారు.

## ఇందిరా నగర్‌కు నీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు




**వెలుగోడు, ఏప్రిల్ 23 (నంది పత్రిక):** ఇందిరా నగర్ ప్రాంతంలోని వాటర్ ట్యాంక్‌కు నీరు అందించే బోర్‌లో తలెత్తిన లోపాలను సరిచేసేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి స్వాతి పర్యవేక్షణలో పనులు చేపట్టారు.బోర్ మోటార్, పైపులైన్‌లో సమస్యలు తలెత్తడంతో కొద్ది రోజులుగా నీటి సరఫరా అంతరాయం ఏర్పడింది. అధికారులు స్పందించి వెంటనే రిపేర్ పనులు చేపట్టారు.మరమ్మతులు పూర్తయిన వెంటనే నీటి సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.

## పోలం విషయంలో వ్యక్తిపై గొడ్డలితో దాడి

### -అనంతరం కట్టెలతో దాడిచేసి రక్తగాయాలు చేసిన వైనం.

### -మెరుగైన వైద్యంకోసం కర్నూలుకు తరలింపు

**కొత్తపల్లి – నంది పత్రిక:** రీ సర్వే సమయంలో పోలం విషయంలో కొంతమంది వ్యక్తులు ముకుమ్మడిగా ఒక వ్యక్తిపై దాడిచేసి గాయపరచిన ఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెలితే ఎర్రమటం గ్రామానికి చెందిన ఎలకంటి బాలయ్య పేరు మీద 2:25 ఎకరాల భూమి పాతమాడుగుల గ్రామ పొలిమేరలో ఉంది. అయితే ఈ విషయం ఎవ్వరికి తెలియదు. ఈ పోలాన్నీ పాతమాడుగుల చెందిన తెలుగు చిన్న వెంకట స్వామి అనే వ్యక్తి కొన్ని సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్నారు. వారు ఆన్ లైన్ చేసుకొనేందుకు వెలితే ఈ పోలం ఇన్లైన్లో మీ పేరుమీద లేదు ఎలకంటే బాలయ్య పేరుమీద ఉంది వారికే చెందుతుందని తహాసీల్దార్ చెప్పారు. అప్పటి నుంచి వారికి బాలయ్య కొడుకు చిన్న ఓబులేసుకు పొలం విషయంలో సమస్యలు తలెత్తాయి. కాకపోతే ఇటీవల ఎలకంటి బాలయ్య పేరుమీద రెవెన్యూ అధికారులు రీ సర్వేకోసం నోటీసులు పంపించారు.



అయితే చిన్న ఓబులేసు కుటుంబ సభ్యులతో రి సర్వే కోసం వెళ్లగా అప్పటికే సాగు చేసుకుంటున్న చిన్న వెంకటస్వామి కొడుకులు బంధువులతో చిన్న ఓబులేసు పై దాడి చేశారు ఈ ఘటనలో చిన్న ఓబులేసు తలపై బలమైన గాయం కావడంతో కుటుంబ సభ్యులు ఎర్రమటం ఆసుపత్రికి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకి రిఫర్ చేశరు ఈ విషయంపై కొత్తపల్లి ఎస్ఐ జయశేఖరను వివరణ కోరగా ఇంకా తమ దృష్టికి సమాచారం వచ్చినా ఎవరు పిర్యాదు చేయలేదని పిర్యాదు చేస్తే కేసునమోదు చేసుకుంటామని తెలిపారు.

## గ్రామ నీటి వనరుల ప్రణాళికలను తక్షణమే సిద్ధం చేయండి

### ఆమోదం వెంటనే పనుల గ్రౌండింగ్‌కు ఆదేశాలు

### ప్రతి మండలంలో ఉత్తమ కాస్కేడ్ చెరువు అభివృద్ధి లక్ష్యం

### ఉదయం 6 గంటల నుంచే క్షేత్రస్థాయి తనిఖీలు

### జియో ట్యాగింగ్ ఫోటోలతో పనుల నిర్ధారణ తప్పనిసరి

### ప్రతి గ్రామంలో కనీసం రెండు పనులు ప్రారంభించాలి

### సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో ప్రగతిని తీసుకురండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 23(నంది పత్రిక):–** జలధారజలహారతి కార్యక్రమం కింద నంద్యాల జిల్లాలో గ్రామ నీటి వనరుల ప్రణాళికలను తక్షణమే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు వాటర్ రిసోర్స్ ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, గ్రామీణ నీటి వనరుల సమగ్ర అభివృద్ధి, పనుల వేగవంతమైన అమలు మరియు క్షేత్రస్థాయి పర్యవేక్షణపై సంబంధిత అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. గ్రామ స్థాయి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసి, ఆమోదించిన పనులను వెంటనే ప్రారంభించాలని ఆమె సూచించారు.

**గ్రామ నీటి వనరుల ప్రణాళికకు ప్రాధాన్యం** ప్రతి గ్రామంలో ఉన్న చెరువులు, కుంటలు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి, వాటి నిల్వ సామర్థ్యాన్ని 'వార్మ్స్' పోర్టల్ ద్వారా తెలుసుకోవాలని సూచించారు. ఫామ్ పాండ్స్, పర్కోలేషన్ ట్యాంక్స్ వంటి నీటి సంరక్షణ నిర్మాణాల సమాచారంతో పాటు భూగర్భ జలమట్టంలో వచ్చిన మార్పులను నమోదు చేసి, ఏపీ శాక్ మ్యాప్స్ ఆధారంగా సమగ్ర గ్రామ నీటి వనరుల ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ ప్రణాళికలను శుక్రవారం సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని కలెక్టర్ గడువు విధించారు.

**పనుల గుర్తింపు – వెంటనే గ్రౌండింగ్** ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వాటర్ రిసోర్స్ ఇంజనీర్లు, కన్సల్టెంట్లు సమన్వయంతో పనిచేసి కొత్త మరియు పునరుద్ధరణ పనులను గుర్తించి, అంచనాలు సిద్ధం చేసి ఎంపీడీఓ లాగిన్‌కు పంపాలని తెలిపారు. కలెక్టర్ ఆమోదం పొందిన వెంటనే తదుపరి రోజే పనులు ప్రారంభం కావాలని స్పష్టం చేశారు. ఇతర జిల్లాలతో పోలిస్తే పనుల సంఖ్య తక్కువగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

**కాస్కేడ్ చెరువుల అభివృద్ధిపై దృష్టి** ప్రతి మండలం, నియోజకవర్గంలో ఒక ఉత్తమ కాస్కేడ్ చెరువు అభివృద్ధి పనిని ఆదర్శంగా రూపొందించాలని సూచించారు. ఈ పనుల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**క్షేత్రస్థాయి తనిఖీలు – కఠిన పర్యవేక్షణ** అధికారులు ఉదయం 6 గంటల నుండే క్షేత్రస్థాయిలోకి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు. జియో ట్యాగింగ్‌తో కూడిన ఫోటోలను ఎన్రజీఎస్ (ఎన్ ఆర్ జి ఎస్ ) సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేసి పనులు ప్రారంభమైనట్లు నిర్ధారించాలన్నారు.

**పనుల అమలులో వేగం – సమీక్షా సమావేశాలు** జిల్లాలో మంజూరైన పనులన్నీ త్వరితగతిన గ్రౌండింగ్ కావాలని, ప్రతి గ్రామంలో కనీసం రెండు పనులు ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం ఫీల్డ్ విజిట్లు నిర్వహిస్తూ, సాయంత్రం 6:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పనితీరును సమీక్షిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో మెరుగైన ప్రదర్శన అవసరం. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో జిల్లా వెనుకబడిన స్థానంలో వుందని, అందరూ సమన్వయంతో పని చేసి పనితీరును మెరుగుపరచాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో నీటి వనరుల సమర్థ వినియోగం, పనుల నాణ్యత మరియు వేగవంతమైన అమలుతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.

## నంద్యాల పెద్ద చెరువు అభివృద్ధికి కార్యాచరణ ప్రారంభం

### త్వరలో ప్రజలకు 2.5 కి.మీ. వాకింగ్ ట్రాక్ అందుబాటులోకి

### గ్రీనరీ, పగోడాలతో చెరువు సుందరీకరణ

### కట్ట రక్షణకు ఫెన్సింగ్, బౌండరీ ఏర్పాటు

### 700 ఎకరాల చెరువు నంద్యాలకు కీలక ఆస్తి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 23(నంది పత్రిక):–** నంద్యాల పట్టణంలోని పెద్ద చెరువును సమగ్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం వాటర్ రిసోర్సెస్ శాఖ అధికారులతో కలిసి చెరువు పరిసరాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు అభివృద్ధికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చెరువు చుట్టూ సుమారు 2.5 కిలోమీటర్ల మేర వాకింగ్ ట్రాక్‌ను త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ట్రాక్‌ను సౌకర్యవంతంగా అభివృద్ధి చేయాలని సూచించారు. చెరువు పరిసరాల్లో గ్రీనరీని పెంపొందిస్తూ, షేడ్ పగోడాలు ఏర్పాటు చేసి అందమైన వాతావరణాన్ని సృష్టించేందుకు బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు విశ్రాంతి, వినోదం కలిగించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. చెరువు కట్టను ఆక్రమణల నుంచి రక్షించేందుకు బౌండరీ ఫిక్సింగ్, ఫెన్సింగ్, ట్రెంచెస్ ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువు భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కట్టను శాశ్వతంగా సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే సివిల్ పనులను పూర్తి చేసి, వర్షాలు ప్రారంభమైన వెంటనే విస్తృతంగా మొక్కలు నాటి గ్రీనరీని పెంపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పాలేరు వాగు, చామ కాలువలతో అనుసంధానమై సుమారు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ పెద్ద చెరువును సమగ్రంగా అభివృద్ధి చేస్తే, నంద్యాల పట్టణానికి ఒక విలువైన ఆస్తిగా మారుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ శివ శంకర్ రెడ్డి, కేసి కెనాల్ డీఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె ఏప్రిల్ 23నందిపత్రిక** గురువారం బనగానపల్లె నియోజకవర్గం లో జరిగిన పలు వివాహ శుభ కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సోదరులు అవుకు వైసీపీ మండలం కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు..



**చాగలమర్రిఏప్రిల్ 23నంది పత్రిక** విద్యతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు దావూద్ అన్నారు. గురువారం నగల్లా పాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా అన్ని వసతులు కలిగి, మంచి ఉపాధ్యాయులచే విద్యను బోధించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, సమ దుస్తులు, బూట్లు, టై తదితర ఆధునిక పరికరాలతో విద్యను బోధించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజన విషయంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం విద్యార్థిని విద్యార్థులకు ఆకుకూరలు కాయగూరలు మంచి పౌష్టికాహారంతో అందించడం జరుగుతుందన్నారు. ఇంత ప్రచారంలో భాగంగా ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగును రైతులు సాగు చేయాలి.



**వెలుగోడు ఏప్రిల్ 23 నంది పత్రిక:** నంద్యాల జిల్లా ఉద్యాన శాఖ మరియు పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వెలుగోడు మండలం రేగడ గూడూరు గ్రామంలో గురువారం ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆయిల్ పామ్ పంట సాగులో ప్రభుత్వం అందించే సబ్సిడీ ప్రయోజనాల గురించి అధికారులు వివరించారు. ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతుకు 1 ఎకరాకు 50 మొక్కలు చొప్పున సంవత్సరం వయసుగల మొక్కలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒక హెక్టార్కుకు 10,500 రూపాయలు చొప్పున ఆయిల్ పామ్ పంటకాయ ఖర్చులకు అంతర్పంట సాగు కొరకు ప్రోత్సాహకగా అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.. ఆయిల్ పామ్ మొక్కలు సాగు చేసుకుంటే 4 వ సంవత్సరం నుండి దిగుబడినిస్తూ 25 సంవత్సరాలు పాటు దిగుబడినిస్తుందని సంవత్సరానికి 1,00000 రూపాయలు నుండి 1,50,000 రూపాయాలు ఎకరానికి ఆదాయం పొందవచ్చునన్నారు. ఈ పంటను సాగు చేసుకునేందుకు ప్రధానంగా నీటి వసతి కలిగి ఉండాలని ఆసక్తిగల రైతులు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రాలలో సంప్రదిస్తే పతాంజలి కంపెనీ సిబ్బంది మరియు ఉద్యాన శాఖ ద్వారా రైతులకు మొక్కలు అందించగలనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ నాగరాజు , హార్టికల్చర్ ఆఫీసర్ చందన , పతాంజలి అసోసియేట్ జనరల్ మేనేజర్ టి రామకృష్ణయ్య , ఏపీవో నాగజ్యోతి , అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి గ్రామ రైతు మహేశ్వర్ రెడ్డి ,రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు పిఎఫ్ఎల్ సిబ్బంది, రేగడ గూడూరు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## యాదవులు అందరూ సంఘటితం కావాలి.



**వెలుగోడు ఏప్రిల్ 23 నంది పత్రిక :** యాదవులు అందరూ సంఘటితం కావాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు యాదవ్ , రఘు రాముడు యాదవ్ లు పేర్కొన్నారు. వెలుగోడు పట్టణంలో లిటిల్ ఏంజిల్స్ స్కూల్ నందు గురువారం సాయంత్రం యాదవుల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ యాదవులలో నీతి , నిజాయితీ , క్రమశిక్షణ ఉన్నాయని, అందుకే ప్రభుత్వాలు సరియైన ప్రాతినిత్యం కల్పించడం లేదని అన్నారు. అందుకు యాదవులు తమ పిల్లలను మంచి చదువులు చదివించి ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని అన్నారు. ప్రతి యాదవుడు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రామకృష్ణ యాదవ్, రామసుబ్బయ్య యాదవ్, సుబ్బరాయుడు యాదవ్, రాజలింగయ్య యాదవ్,ఎల్లయ్య యాదవ్, బాలమద్దిలేటి యాదవ్, నరసింహ యాదవ్ పాల్గొన్నారు.

## సింగవరంలో ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు



**బండిఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 23 :** ప్రశాంతమైన గ్రామాల్లో అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం మండల పరిధిలోని సింగవరం గ్రామంలో ప్రజలకు పోలీస్ శాఖ తరపున అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్మోహన్ మాట్లాడుతూచిన్న చిన్న సమస్యలకు ఘర్షణ పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. సమస్యలు ఉంటే నేరుగా పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని చర్యలు తీసుకుంటామని కోరారు. గ్రామాల్లో ప్రశాంతత వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని సింగవరం గ్రామస్తులకు సూచించారు. చట్టాన్ని చేతిలో తీసుకొని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు చందా



**బనగానపల్లె ఏప్రిల్ 23నందిపత్రిక** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కి నంద్యాల జిల్లా, బనగానపల్లి వాస్తవ్యులు నందవరం శ్రీనివాసులు వారి ధర్మపత్ని లక్ష్మీదేవి కుమారుడు నరేష్ బాబు ధర్మపత్ని లక్ష్మి రాజేశ్వరి వారి కుటుంబ సభ్యులు గురువారం ఆలయ అభివృద్ధి కొరకు రూ. 1,04,116 రూ చందాను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

# హత్య కేసును గంటల వ్యవధిలోనే చేదించిన పోలీసులు.

### భార్యను కిరాతకంగా చంపిన భర్త అరెస్ట్

### ఫ్యామిలీ సమస్యలుఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్ ద్వారా పరిష్కరించుకోవాలి డీఎస్పీ ఏ శ్రీనివాసరావు



**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 23 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని చాంద్ వీధిలో గురువారం కట్టుకున్న భార్య పుష్పలత (35) ను కిరాతకంగా హత్య చేసిన ఘటనలో గంటల వ్యవధిలోనే భర్త ముద్దాయి చెన్నయ్యను అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు తెలిపారు. టౌన్ పిఎస్ ఆవరణలో సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ హత్య కేసులో ముద్దాయి కోసం గాలింపు చర్యలు చేపట్టి హైవే లోని ఆంజనేయ స్వామి గుడి వద్ద అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.గంటల వ్యవధిలోనే కేసును చేదించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ అభినందించినట్లు డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఫ్యామిలీ సమస్యలు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్ ద్వారా పరిష్కరించుకోవాలని ఇలాంటి చర్యలకు పాల్పడరాదని డీఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరించారు. మీడియా సమావేశంలో సిఐ నాగరాజరావు, ఎస్ఐ శ్రీనివాస గౌడ్ కూడా పాల్గొన్నారు.

# అరటి రైతులకు తీవ్ర నష్టం ఆదుకోవాలి ఏపీ రైతు సంఘం




**మహానంది ఏప్రిల్ 23 (నంది పత్రిక):-** మహానంది మండలంలో అరటి రైతులకు అకాల వర్షం అపార నష్టాన్ని రైతులకు కలిగించిందని వారిని అదుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ బుధవారం సాయంత్రం మండలంలో ఉరుములు మెరుపులతో ఓ మోస్తారు వర్షం కురిసిందన్నారు.దీనికి తోడు భారీ ఈదురు గాలులతో అరటి రైతుల వెన్నుముక ఇరిసిందన్నారు.అసలే రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టాలు ఉన్న రైతులకు దాదాపు 100 ఎకరాలు పైగా నష్టం వాటిల్లిందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు 2 సంవత్సరాలు కావస్తున్న, ఇంతవరకు అరటి రైతులకు నష్టపరిహారం రాలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా అధికారులు నష్టపోయిన ప్రతి ఎకరాకు ప్రతి రైతుకు నష్టపోరహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు రాజేశ్వరయ్య,రైతు సంఘం మండల కార్యదర్శి పి రాజు, సీపీఐ మండల కార్యదర్శి సామేలు,లక్ష్మణ్ దస్తగిరి వలి తదితరులు పాల్గొన్నారు.

# భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు భూమా జగత్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 23 నంది పత్రిక** ఆళ్లగడ్డ నుండి సుద్దపల్లె వరకు మొట్టమొదటిసారి శోభా ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్స్ తరుపున 9 లక్షల రూపాయలతో ఆర్ అండ్ బి సైడ్ షోల్డర్ రోడ్ కు ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నుండి సుద్దపల్లె వరకు రోడ్డుకి ఇరువైపులా సైడ్ షోల్డర్ రోడ్డును వేయడం వలన ప్రమాదాలను నివారించవచ్చని ఈ రహదారిలో నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుందని రోడ్డుకు ఇరువైపులా సరైన రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందులో వలన ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టామన్నారు. కొంతలో కొంత ప్రమాదాలు నివారించవచ్చని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సాగునీటి ప్రాజెక్టుల పై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతి మరియు పెండింగ్ పనుల పై ఎంపీ బస్తిపాటి నాగరాజు ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ...నగరంలోని ఎంపీ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో ఇరిగేషన్ శాఖ ఎస్.ఈ బాలచంద్ర రెడ్డి, డీ.ఈ సుబ్బారాయుడు, ఈ.ఈ శైలేశ్వర్ పాల్గొన్నారు.. సమావేశంలో భాగంగా వేదవతి, ఆర్డీఎస్, సుంకేసుల, గాజులదిన్నె, హెచ్.ఎన్.ఎస్.ఎస్ ప్రాజెక్టుల పై ఎంపీ నాగరాజు అధికారులతో చర్చించారు..హంద్రీనీవా సుజల స్రవంతిప్రాజెక్టుకు సంబంధించి లిఫ్ట్ ఇరిగేషన్ పంపుల ఏర్పాటు, గాజులదిన్నె ప్రాజెక్టు ఆధునికరణ పనులు, దెబ్బతిన్న గేట్ల మరమ్మతుల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.. అలాగే వేదవతి, ఆర్డీఎస్, సుంకేసుల ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాల పై చర్చించిన ఆయన, సాగునీటి ప్రాజెక్టులను త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు..

# " మీ రక్షణ - మా బాధ్యత " అవగాహన కార్యక్రమం.

### మహిళల పై నేరాల నివారణ కు అవగాహన కార్యక్రమం.

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ .

### ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి .



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** మహిళల పై నేరాల నివారణ కు అవగాహన కల్పించేందుకు " మీ రక్షణ - మా భాద్యత పేరుతో కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండల కేంద్రంలోని పొదుపు భవనంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు .ఈ సంధర్బంగా కర్నూలు ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో చాలా చోట్ల బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. విద్య తోనే1930 అభివృద్ధి సాధ్యమన్నారు .మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ పలు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. శక్తి యాప్ వంటి ఆధునిక సాంకేతిక సదుపాయాలను మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా వెంటనే సహాయం పొందవచ్చని, మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. సమస్యల విషయం లో సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని మహిళలకు పిలుపునిచ్చారు. మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చట్టాల పై అవగాహన పెరిగితే నేరాలు తగ్గుతాయన్నారు. మహిళలు ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర సహాయం కోసం 112, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాలు, పట్టణాలు ,గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించామన్నారు.నిరంతరం మహిళల భద్రత, రక్షణకు అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. కష్టమైనా సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు చట్టాల పై అవగాహన కల్పించాలనే ఆలోచనతోనే ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. కాల్వబుగ్గ రామేశ్వరం ఆలయంలో జరిగిన దొంగతనం కేసును రికవరీ చేయడం పై కర్నూలు ఎస్పీ గారిని అభినందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ (ఋూాం) లకు రూ. 15 వేల విలువ గల స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరిగిందన్నారు.ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినా, మహిళలకు సమస్యలున్నా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పొదుపు సంఘం అధ్యక్షురాలు విజయభారతి మాట్లాడుతూ... మహిళలు అత్యవసర సమయంలో శక్తి యాప్ వినియోగించాలన్నారు. సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో శాలివాహన స్టేట్ చైర్మన్ పార్వతమ్మ, పొదుపు సంఘం అధ్యక్షురాలు విజయభారతి, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు , ఓర్వకల్లు ఎస్సై సునీల్ , పెద్ద ఎత్తున స్థానిక మహిళలు పాల్గొన్నారు.



# పన్నుల వసూళ్లలో తిరుపతి కి మూడవ స్థానం.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 23నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ గత ఆర్థిక సంవత్సరం 2025- 26 కు గాను పన్నుల వసూళ్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ సంపత్ కుమార్ లు విజయవాడలోని కమిషనర్స్ కాన్ఫరెన్స్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ & ఆర్కిటెక్చర్ ప్రాంగణంలో తిరుపతి కమిషనర్ ఎన్. మౌర్య తరపున డిప్యూటీ కమిషనర్ అమరయ్య ను గురువారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమం లో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. ఈ. రమణ ఉన్నారు. తిరుపతి కి అవార్డు రావడం పట్ల నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ తో పాటు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# భారత్ గొప్ప దేశం.. అంతలోనే మాటమార్చిన ట్రంప్!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌ను 'గొప్ప దేశం' అని అభివర్ణిస్తూ, తనకు అక్కడ ఒక 'చాలా మంచి స్నేహితుడు (మోదీ)' ఉన్నారని ప్రశంసించారు. అయితే, భారత్‌ను 'నరక కూపం' (హెల్ హోల్) అంటూ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలున్న పోడ్‌కాస్ట్‌ను రీపోస్ట్ చేసిన తర్వాత, ట్రంప్ నుంచి ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం.

# స్పందించిన అధికారులు...

### చదరం పెంట గూడెంలో విద్యుత్ ఏర్పాట్లు..

### హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజనులు



**కొత్తపల్లి (నంది పత్రిక):** ఈనెల 22 వతేదిన చదరం పెంట గూడెం ను పట్టించుకోని అధికారులు అన్న శీర్షిక నంది పత్రిక లో వార్త ప్రచురితం అయింది. దీంతో గురువారం అధికారులు స్పందించారు. వారి స్పందనతో చదరం పెంట గూడెంలో వెలుగులు విరజిమ్మాయి. అందకారంలో ఉన్న గూడెంలో వీధి దీపాల కాంతులతో నిండిపోయింది. గురువారం ఎంపీడీఓ మేరి, ఎన్ఆర్ఆజీఎస్ డీడీఓ అన్వరాబేగం గూడెంను సందర్శించారు. దగ్గరుండి విద్యుత్ స్తంబాలకు వీధి దీపాలను విద్యుత్శాఖ సిబ్బందితో వేయించారు. గూడెంలో వీధి దీపాలను ఏర్పాటు చేయడంతో గూడెంలోని గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నంది పత్రిక ఇలాంటి సమస్యలపై మంచి కథనాలు రాసి ప్రజా సమస్యలను తీర్చాలని గిరిజనులు కోరుతున్నారు.వీరి వెంట డీప్యూటీ ఎంపీడీఓ సుబ్బరావు ఉన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి

### జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 23(నంది పత్రిక):-** స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలి జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. గురువారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీజేపీ పార్టీ ప్రతినిధి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రియాజ్ బాషా, బిఎస్పీ పార్టీ ప్రతినిధి శ్రీనివాసులు, టిడిపి పార్టీ ప్రతినిధి శివరాం రెడ్డి, వైఎస్సార్సీపీ పార్టీ ప్రతినిధి సాయిరామ్ రెడ్డి, జనసేన పార్టీ ప్రతినిధి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ... స్వచ్ఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. జిల్లాలో 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి ఎటువంటి అనుమానాలు, సందేహాలు ఉన్నట్లయితే తమ పరిధిలోని బిఎల్ఓ లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామన్నారు.

# భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకం

### జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్, 23(నంది పత్రిక):-** భగీరథ మహర్షి పట్టుదల నుండి అందరూ స్ఫూర్తి పొందాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ కలెక్టర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని భగీరథ చిత్రపటానికి డిఆర్ఓ, సగర ఉప్పర సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సగర (ఉప్పర) వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ సురేష్ కుమార్ ఉప్పరి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గోవర్ధన్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఓబులేసు, హాస్టల్ వార్డెన్ ఇంచార్జ్ డి.మునిరాజు, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ షబ్బీర్, నంద్యాల అసెంబ్లీ సంఘం అధ్యక్షుడు బి.బాలాజీ, యువజన సంఘం అధ్యక్షుడు యు.హరికిరన్, డా.గురు ప్రసాద్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ భగీరథ మహర్షి గంగను భూమిపైకి తీసుకువచ్చిన పట్టుదల, జల సంరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని, ఆయన త్యాగనిరతి ఆదర్శనీయమని కొనియాడారు. కఠోర శ్రమ చేసి దేనినైనా సాధించగలమని భగీరథ మహర్షి నిరూపించారని, ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని యువత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. వెనుకబడిన తరగతుల వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చేపడుతున్న కార్యాచరణను పూర్తిస్థాయి ఫలాలు వారికి అందేలా నిరంతరం కృషి చేస్తామన్నారు. విద్యార్థులు భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గోనె సంచుల కొరత లేకుండా అందుబాటులో ఉంచాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి.**



**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 23నంది పత్రిక** జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం ఏడీఏలు, ఎంఏఓలు, రెవెన్యూ, సివిల్ సప్లై, డిఏఓ, కోఆపరేటివ్ శాఖల అధికారులతో వెబెక్స్ ద్వారా సమీక్షిస్తూ రబీ సీజన్‌లో కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న కొనుగోలు వివరాలను ప్రతిరోజూ ఆన్లైన్లో నమోదు చేసి, సమయానికి అప్లోడ్ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది పూర్తిస్థాయి నిబద్ధతతో పనిచేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉండేలా ఎంఎల్ఓలు బాధ్యత వహించాలని తెలిపారు. రైతులకు గోనె సంచులు సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మిల్లర్ల నుండి సేకరించే గోనె సంచులను ముందుగానే నాణ్యత పరంగా పరిశీలించి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. గోనె సంచుల జారీ ప్రక్రియలో డూప్లికేషన్ లేకుండా ప్రతి రైతు ఆధార్ నంబర్ నమోదు చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ధాన్యం ట్రక్కుల్లో పూర్తిగా లోడ్ చేసిన తర్వాత మాత్రమే తేమ శాతాన్ని నమోదు చేయాలని, ఏమైనా వ్యత్యాసం ఉంటే వాటిని స్పష్టంగా ట్రక్ షీట్ వెనుక నమోదు చేయాలని సూచించారు. అలాగే ట్రక్కులలో లోడ్ చేసిన ధాన్యానికి సంబంధించిన నమూనాలను సేకరించి భద్రపరచాలని తెలిపారు. మాస్టర్ చెక్ చేసిన నమూనాల వివరాలను ట్రక్ షీట్ వెనుక పెన్సిల్‌తో నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు వాట్సాప్ ద్వారా షెడ్యూలింగ్ విధానాన్ని పరిచయం చేసి, దాన్ని వినియోగించేలా అలవాటు చేయాలని అధికారులకు సూచించారు. దీనివల్ల రైతులు సమయానికి తమ ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావడానికి సౌలభ్యం కలుగుతుందని చెప్పారు. జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి సుమారు 7.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో క్యూఆర్ కోడ్ వ్యవస్థను ఉపయోగించి రైతులు తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం కల్పించామని, వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. మొత్తంగా, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు..

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనిదినాలు కల్పించాలి

**లక్ష్యసాధనలో వెనుకబడిన అధికారులకు తగు చర్యలు ఉంటాయి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 23నంది పత్రిక** జిల్లాలో ఉపాధి హామీ పనిదినాల కల్పనలో ఎటువంటి లోటు ఉండకూడదని, అర్హులైన ప్రతి వ్యక్తికి పని దొరికేలా ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. గురువారం నిర్వహించిన జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉపాధి హామీ పథకం అమలు, గుర్రపు డెక్క ద్వారా వర్మీ కంపోస్ట్ తయారీ, అప్పడా రిజిస్ట్రేషన్లు, ఈ–కేవైసీ, మనమిత్ర సర్వే, యూఎఫ్ఎస్ సర్వే అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనిదినాల కల్పనలో గణనీయమైనలోటు కనిపిస్తోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో రోజుకు సుమారు 44 వేల పనిదినాలు కల్పించాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 14,196 మందికి మాత్రమే దాదాపు 23 వేల పనిదినాలు కల్పించడం సరైనది కాదన్నారు. ఈ పరిస్థితిని వెంటనే సరిదిద్దాలని, ప్రతి పంచాయతీలో కనీసం 2 వేల మంది కార్మికులకు రోజువారీగా పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. జిల్లాలో పనులకు ఎటువంటి కొరత లేదని స్పష్టం చేసిన కలెక్టర్, కాలువలు, ఫీడర్ చానల్స్ పూడికతీత, డ్రైనేజీ పనులు వంటి అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి పెద్ద ఎత్తున పనులు ప్రారంభించాలని సూచించారు. కొన్ని పంచాయతీల్లో పనుల కల్పన పూర్తిగా నిలిచిపోయినట్లు గమనించామని, ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పనిదినాలు పెరగకపోతే జిల్లాకు మెటీరియల్ కాంపోనెంట్ నిధులు ఎలా వస్తాయని, ఈ నిధులు గ్రామాల అభివృద్ధికి కీలకమని మీకు తెలియదా అని ప్రశ్నించారు. అందువల్ల పనుల అమలును వేగవంతం చేయడం అత్యవసరమన్నారు. ప్రస్తుతం కాలువలు, డ్రైన్లలో నీరు తగ్గిన పరిస్థితిని ఉపయోగించుకుని గుర్రపు డెక్కను సేకరించి పెద్ద ఎత్తున వర్మీ కంపోస్ట్ తయారీ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అప్పడా రిజిస్ట్రేషన్లలో భీమవరం, ఆకివీడు మండలాలు వెనుకబడి ఉన్నాయని పేర్కొన్న కలెక్టర్, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఏకీకృత కుటుంబ సర్వేను 100 శాతం పూర్తి చేయడం పై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే ఈ–కేవైసీ, మనమిత్ర సర్వే, యూఎఫ్ఎస్ సర్వేలలో గణనీయమైన ప్రగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. ఈ జూమ్ సమావేశంలో డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డ్వామా పీడీ డాక్టర్ కె.సి.హెచ్ అప్పారావు, జిల్లా స్వర్ణ గ్రామ–స్వర్ణ వార్డు అధికారి వెంకటలక్ష్మి, జిల్లా మత్స్యశాఖ అధికారులు, ఏడీలు, ఎఫ్‌డీవోలు, వీఎఫ్ఏలు, డ్వామా డిపిఎంలు, ఏపీఎంలు, ఎంపీడీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భీమవరం పట్టణ సుందరీకరణకు పెద్దపీట రూ. 50 లక్షలతో అభివృద్ధి చేసిన ఎడ్వర్ట్ ట్యాంక్ పార్క్ ప్రారంభం






**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 23నంది పత్రిక** భీమవరం పట్టణాన్ని మరింత సుందరీకరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని భీమవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ( పిఏసి ) చైర్మన్ పులపర్తి రామాంజనేయులు తెలిపారు. కోర్ట్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఎడ్వర్ట్ ట్యాంక్ పార్క్‌ను సుమారు రూ.50 లక్షల వ్యయంతో రోటరీ క్లబ్ సహకారంతో అభివృద్ధి చేసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ, భీమవరం పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం దాతల సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నదని చెప్పారు. ఎన్నారై సంజయ్ జూపూడి సహకారంతో ఈ పార్క్ సుందరీకరణ పనులు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పార్కులో వాకింగ్ ట్రాక్, పచ్చదనం, అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా పట్టణ ప్రజలకు విశ్రాంతి, ఆరోగ్యకర జీవనానికి అనుకూల వాతావరణం కల్పించినట్లు చెప్పారు. ప్రజలు ఉదయం వేళల్లో వాకింగ్, యోగా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని ఆకాంక్షించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నగరంలో అభివృద్ధి చేయవలసిన 11 పార్కులను గుర్తించి వాటి సుందరీకరణకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎడ్వర్ట్ ట్యాంక్ పార్క్‌ను మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు మరుగుదొడ్లు, త్రాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పట్టణ ప్రజలు ఈ పార్క్‌ను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన కార్యకలాపాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భీమవరం రెవెన్యూ డివిజన్ అధికారి కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, పార్క్ సుందరీకరణ దాత ఎన్నారై జూపూడి సంజయ్, జూపూడి శాంతి విశ్వనాథం, మున్సిపల్ అదనపు కమిషనర్ ఎ.రాంబాబు, మున్సిపల్ ఇంజినీర్ తాతారావు, భీమవరం రోటరీ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల, పరోపకారం, నిరంతర కృషికి భగీరథుడు ఆదర్శం

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**



**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 23నంది పత్రిక** భగీరథ మహర్షి జీవితం పట్టుదల, పరోపకారం మరియు అసాధ్యాన్ని సుసాధ్యం చేసే నిరంతర కృషికి ప్రతీకగా నిలుస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని వశిష్ట సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఏవి సూరిబాబు, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి యన్.వి అరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భగీరథుడు ఇక్ష్వాకుల వంశానికి చెందిన మహారాజు అని, తన పూర్వీకులైన సగర పుత్రులకు మోక్షం కలిగించేందుకు స్వర్గంలో ఉన్న గంగానదిని భూమిపైకి తీసుకురావాలనే సంకల్పంతో తీవ్ర తపస్సు చేసిన మహనీయుడని వివరించారు. భగీరథుడి అచంచల దీక్ష ఫలితంగా గంగానది భూమిపై ప్రవహించి, అనంతరం పాతాళానికి చేరి సగర పుత్రుల బూడిదను పవిత్రం చేసి వారికి మోక్షం కలిగించిందన్నారు. మన పూర్వీకులు చేసిన త్యాగాలు, కష్టాలు, పట్టుదలను స్మరించుకుంటూ వాటిని జీవితంలో ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు వచ్చినా మన లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేయాలని, నిరంతర శ్రమతో ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. కఠోర సాధనతో అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం భగీరథుని జీవితానికి ప్రధాన సందేశమని తెలిపారు. ఎవరైనా అత్యంత కష్టసాధ్యమైన పనిని విజయవంతంగా పూర్తి చేసినప్పుడు "భగీరథ ప్రయత్నం" అనే పదాన్ని ఉపయోగించడం ఆయన మహత్తును ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో పట్టుదలతో, దృఢ సంకల్పంతో ముందుకు సాగితే విజయాన్ని సాధించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టౌన్ హాల్ రోడ్డుకు ఆనుకుని ఉన్న యనమదుర్రు డ్రైన్ గట్టును సుందరీకరణగా తీర్చిదిద్దాలి





**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 23నంది పత్రిక** భీమవరం పట్టణంలో స్వచ్ఛత మరియు సుందరీకరణకు పెద్దపీట వేస్తూ, టౌన్ హాల్ రోడ్డుకు ఆనుకుని ఉన్న యనమదుర్రు డ్రైన్ గట్టును అభివృద్ధి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. గురువారం ఆయన భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ మరియు ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ సిబ్బందితో కలిసి టౌన్ హాల్ ప్రాంతంలోని యనమదుర్రు డ్రైన్ గట్టు ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గట్టు మొత్తం చెత్తాచెదారంతో నిండిపోయి ఉన్న దుస్థితిని గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమం కింద ప్రకాశం చౌక్ వంతెన నుండి గవర్నమెంట్ హాస్పటల్ వంతెన వరకు ఉన్న యనమదుర్రు డ్రైన్ పరిసర ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో శుభ్రపరిచేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. శుభ్రతతో పాటు ఆ ప్రాంతాన్ని సుందరీకరించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికను అమలు చేయాలని తెలిపారు. డ్రైన్ గట్టు పొడవునా రైలింగ్, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజల భద్రతను పాటించడంతోపాటు, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పచ్చని మొక్కలు నాటాలని, చిన్న పార్క్ రూపంలో అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే సాయంత్రం సమయంలో ప్రజలకు అనుకూలంగా ఉండేలా ఆకర్షణీయమైన లైటింగ్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ చర్యల ద్వారా పట్టణ సుందరీకరణకు తోడ్పడటమే కాకుండా, ప్రజలకు శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ అధికారులు ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసి ఆదర్శంగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ పరిశీలనలో భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ మరియు ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, సహాయ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ తాతారావు, టీపీఓ పార్థసారథి, ఏసీపీ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల భాస్కరరావుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నివాళి.

**హైదరాబాద్/ఏలూరు,బ్యూరో చీఫ్ ఏప్రిల్23 నంది పత్రిక** అనారోగ్యంతో హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని నాదెండ్ల నివాసానికి చేరుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్, భాస్కరరావు పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం నాదెండ్ల భాస్కరరావు కుమారుడు, ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



# ఉనికి కోసం సగరుల భగీరథ ప్రయత్నం!

సగరుల గతమెంతో ఘనం! ఎందుకంటే షట్ చక్రవర్తులలో ఒకరైన సగర చక్రవర్తి వారసులు వారు. కానీ వర్తమానం అగమ్యగోచరం! భగీరథుడి వంశస్థులైన వారు దశాబ్దాలుగా ఉనికి లేని ఉప్పరులుగా కొనసాగారు. ఇప్పుడిప్పుడే అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో తమకంటూ ఒక గుర్తింపు సాధిస్తున్నారు. సగరుల జీవన ప్రయాణం సముద్రుడితో ముడిపడి ఉంటుంది. ఆ సాగరాన్ని నమ్ముకొని ఉప్పు తయారీదారులుగా వాసికెక్కి ఉప్పరులుగా పిలవబడే సగరుల జీవితాలు శతాబ్దాలుగా సముద్రంలో అలల మాదిరిగా ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కు అన్న తీరుగా సాగుతూ వచ్చాయి. కొన్ని దశాబ్దాల క్రితం వరకు ప్రభుత్వ రికార్డుల్లో తప్ప బయటకు పరిచయం లేని ఒక వెనుకబడిన కులంగా ఉన్న ఉప్పర కులం రిజర్వేషన్లలో మాత్రం అగ్రకులాలకు ఏ మాత్రం తీసిపోకుండా ఇప్పటికీ బీసీడి గ్రూప్‌లో ఉనికి చాటుకుంది. పురాణాల ఆధారంగా షట్ చక్రవర్తులలో ఒకరైన సగర చక్రవర్తి హరిశ్చంద్ర వంశంలో ఎనిమిదోతరంవాడు. సగరుడికి పుట్టినవారు అసమంజనుడు, అతని వారసుడు అంశుమంతుడు, ఆయన కుమారుడు దిలీపుడు, దిలీపుడి కుమారుడే భగీరథుడు. ప్రతి ఏటా వైశాఖ శుద్ధ సప్తమి రోజు ఆయన జయంతిని యావత్ భారతావని జరుపుకుంటుంది. సగరుడు అయోధ్యనగరానికి రాజుగా కొనసాగుతూ సమస్త రాజ్యాలను జయించి చక్రవర్తి అయ్యాడు. ప్రజా సంక్షేమం కోసం వశిష్ట మహాముని ఆజ్ఞానుసారం అశ్వమేధ యాగానికి సంకల్పించి యాగాశ్వం వెంట తన సంతానమైన అరవైవేల కుమారులను పంపుతాడు. ఇంద్రుడు ఈ అశ్వాన్ని తస్కరించి పాతాళలోకంలో తపస్సు చేస్తున్న కపిల మహర్షి చెంత దానిని కట్టివేయగా వెతుకుతూ వెళ్లిన సగర కుమారులు సమస్త భూమండలాన్ని గాలించే సమయంలో భూమిని ఏడుపాయలుగా తవ్వినట్లు చరిత్ర చెబుతోంది. చివరికి పాతాళంలో కపిల మహర్షి చెంత ఉన్న అశ్వాన్ని చూసి.. కావాలనే తమ అశ్వాన్ని కట్టి పడేశాడనుకొని మహర్షితో వాదనకు దిగి, చివరికి అతని శాపానికి లోనై భస్మీపటలం గావించబడుతారు. ముత్తాతలు భస్మం కాబడ్డ విషయాన్ని తెలుసుకున్న భగీరథుడు వారి కోసం కైలాస గంగను సాధించడానికి హిమవత్ పర్వతాలలో ఉన్న గోకరమునకు చేరి ఏకాగ్రతతో ఏకపాదంపై ఆరువేల సంవత్సరాలు ఘోర తపస్సు చేస్తాడు. దీంతో శివుడు ప్రత్యక్షమై తన జటాజూటంలో గంగను ధారగా వదలగా.. బిందు సరోవరం నుంచి నాడు సగర పుత్రులు తవ్విన ఏడు పాయలలో గంగ ప్రవహించినది. భగీరథుడి ముత్తాతల భస్మీపటలంపై పారిన గంగతో వారు విముక్తి పొందారు. భగీరథుడి అనంతరం అతని వారసులుగా కకుక్షుడు, రఘువు, ప్రవృద్ధుడు, శంఖనుడు, సుదర్శనుడు, తీగ్రవర్ణుడు, యయాతి, భాగుడు, అజమహారాజు వచ్చారు. అజమహారాజు కుమారుడే దశరథ మహారాజు, దశరథ మహారాజు కుమారులే శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు. భగీరథుడి వంశస్థులు కలియుగంలో సముద్రుడిని నమ్ముకొని ఉప్పు తయారీదారులుగా జీవనం సాగించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. అనేక రాష్ట్రాల్లో ఇప్పటికీ సాల్ట్ మేకర్స్ అసోసియేషన్ సభ్యులుగా సగరులే ఉన్నారు. తెలంగాణ ప్రాంతానికి వచ్చేసరికి, ఇప్పటికీ పలు చోట్ల చెరువుల వద్ద నీరటితనం చేస్తూ, పంట పొలాలకు సమాన నిష్పత్తిలో నీరు వదిలే బాధ్యతను సగరులే నిర్వహిస్తున్నారు. దీంతో పాటు ప్రధానంగా ఇక్కడ సగరులు నిర్మాణ రంగాన్ని కులవృత్తిగా చేసుకుని జీవనం సాగిస్తున్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో 'ఏఐ' ఆధారిత వైద్య సేవల ద్వారా మంచి ఫలితాలు

**వైద్య సేవలు, పనితీరు ఆధారంగా ఎంపిక చేసే అశీకుర సంస్థలకు నగదు ప్రోత్సాహకాలు**

**అత్యుత్తమ సంస్థకు రూ.కోటి 'వర్క్ ఆర్డర్'**

**మరో 12 సంస్థలకు రూ. 5 లక్షల నుంచి రూ. లక్ష వరకు అందచేత..**

**ప్రత్యేక కమిటీ ద్వారా ఆవిష్కరణల పనితీరుపై అధ్యయనం, ఉత్తమ సంస్థల ఎంపిక**

**ఫలితాల వివరాల వెల్లడికి త్వరలో ప్రత్యేక సదస్సు**

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

**"ఏపీ మెడ్ టెక్ ఛాలెంజ్" విధానాన్ని కొనసాగించే యోచన**

**విజయవాడ బ్యూరో చీఫ్ నంది పత్రిక** రాష్ట్రంలోని 18 ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు అందించే వైద్య సేవల్లో ప్రయోగాత్మకంగా కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా ప్రవేశపెట్టిన నూతన ఆవిష్కరణ (అంకుర సంస్థలు) ద్వారా సానుకూల ఫలితాలు కనిపించాయి. రోగులకు వైద్య సేవలు అందించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంకుర సంస్థలను వైద్య ఆరోగ్య శాఖ త్వరలో ఎంపిక చేయబోతుంది. 4 కేటగిరిల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వచ్చే అంకుర సంస్థలకు (మొత్తం 12) కూటమి ప్రభుత్వం రూ.5 లక్షలు, రూ.3 లక్షలు, రూ.2 లక్షల చొప్పున కలిపి మొత్తం రూ.40 లక్షలను ప్రోత్సాహకాల కింద త్వరలో ఇవ్వబోతుంది. అలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరిచే ఒక అంకుర సంస్థకు మాత్రం కోటి రూపాయల విలువచేసే 'వర్క్ ఆర్డర్' ఇస్తారు. ఇందుకు సంబంధించిన చర్యలను ఐటీ డిపార్టుమెంటు ఆగస్టు, 2025 జారీచేసిన జీఓ నెంబరు 33 ప్రకారం అధికారులు తీసుకోనున్నారు. ఈ అంకుర సంస్థ ద్వారా రోగులకు అత్యాధునిక విధానంలో వైద్య సేవలు అందాయి. గడించిన ఈ అనుభవంతో భవిష్యత్తులో క్రమంగా ప్రభుత్వం ఆసుపత్రుల్లో ఏఐ ఆధారిత సేవలను విస్తృతం చే సేందుకు "ఛాలెంజ్ " విధానం ఉపయోగపడనుశీది. ఈ విధానాన్ని కొనసాగిశీచాలని యోచిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించిన 'ఏపీ మెడ్ టెక్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రకటనకు అనుగుణంగా 297 అంకుర సంస్థల నుంచి దరఖాస్తులు రాగా మూడు అంచెల పరిశీలన అనంతరం 18 సంస్థలను వైద్య ఆరోగ్య శాఖ ఎంపికచేసింది. డయాగ్నస్టిక్ టూల్స్ కేటగిరి, పోర్టబుల్ పాయింట్ ఆఫ్ కేర్ కేటగిరి, స్మార్ట్ మానిటరింగ్ అండ్ వేరిబుల్స్ కేటగిరి (శరీరానికి ఉప పరికరాలు అమర్చి), రిమోట్ కేర్ టెలిమెడిసన్ కేటగిరిల వారీగా ఈ అంకుర సంస్థలు ప్రభుత్వాసుపత్రుల్లో తమ సేవలను అందించాయి. ఏకకాలంలో 18 అంకుర సంస్థల ద్వారా సేవల ప్రయోగం దేశంలోనే తొలిసారి..! దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో ఏకకాలంలో వైద్య సేవల్లో అంకుర సంస్థల ద్వారా వైద్య సేవలను రోగులకు అందుబాటులోనికి తెచ్చినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ కారణంగానే ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ అంకుర సంస్థల ద్వారా రోగులకు అందించిన వైద్య సేవలు, వాటి ఫలితాలను అనుభవపూర్వకంగా తెలుసుకునేందుకు అవకాశం లభించినందున భవిష్యత్తులో ఏఐ ఆధారిత సేవల వినియోగంపై నిర్ణయాలు తీసుకోవడానికి వీలు ఏర్పడిందని తెలిపారు. ఈ అంకుర సంస్థలు పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వాసుత్రుల్లో అందించిన వైద్య సేవలు, వాటి ఫలితాలను త్వరలో క్యాథ్ కమిటీ (కమిటీ ఫర్ అప్లైడ్ టెక్నాలజీస్ ఇన్వెల్ప్) ముందు నేరుగా వివరిస్తాయని వెల్లడించారు. వీటికి అనుగుణంగా ఉత్తమ సంస్థల ఎంపిక జరుగుతుంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆధ్యక్షతన జరిగే సదస్సులో వైద్య సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాటికి నగదు ప్రోత్సాహకాలను అందచేస్తారు. కమిటీ (కమిటీ ఫర్ అప్లయిడ్ టెక్నాలజీస్ ఇన్వెల్ప్)లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఐసీఎంఆర్ డైరెక్టర్, ఏఐజీ, హైదరాబాద్, ఇతర ప్రముఖ సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు.

**ఫలితాలిలా..!** ఈ అంకుర సంస్థలు ఫిబ్రవరిలో ప్రారంభించి మార్చి నెలాఖరులోగా మొత్తం 37 రోజుల వ్యవధిలో 12,677 మంది రోగులకు వైద్యుల సమక్షంలో సేవలు అందించాయి. ప్రధానంగా 7,433 మందికి పరీక్షలు చేసి, 15%-25% మందికి టీబీ ప్రాథమిక దశలో ఉన్నట్లు ఓ అంకుర సంస్థ గుర్తించింది. మరో అంకుర సంస్థ 1,200 మందిని స్క్రీన్ చేయగా 34 మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్ చేయాలని, పది మందికి గ్లూకోమా సమస్య ఉందని వెల్లడైంది. ఇంకో అంకుర సంస్థ సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయగా 15 మందిలో అనుమానిత లక్షణాలు కనిపించాయి పార్వతీపురం, మన్యం జిల్లాల్లో ఇంకో అంకుర సంస్థ పరీక్షలు చేసినప్పుడు 30 మంది నవజాత శిశువుల్లో శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. కర్నూలు జిల్లాల్లో గుండె సశీబంధించి 323 మందికి పరీక్షలు చేయగా 2.17% మందికి గుండె పనితీరులో రకరకాల సమస్యలు ఉన్నట్లు తేలింది. అలాగే.. 2,100 మంది రోగులతో వైద్యులు ఏఐ స్క్రైబ్ ద్వారా మాట్లాడినందున సాధారణ సమయాల్లో కంటే 70% వరకు సమయం ఆదా అయింది. టీబీ ఉన్న వారికి ఆర్టీపీసీఆర్ పరీక్షలు, పెయిన్ మేనేజ్మెంట్, నవజాత శిశువులకు రెస్పిరేటరీ సపోర్టు అందించడం, తల్లి గర్భంలో ఉన్న శిశువుల కదలికలు (ముఖ్యంగా గుండె పనితీరు, ఇతర) అంకుర సంస్థలు గమనించాయి. విశాఖ, అనంతపురం, గుంటూరు, పాడేరు, కర్నూలు, కాకినాడ జీజీహెచ్, విజయవాడ, అనంతపురం జీజీహెచ్, తిరుపతి రుయా, విశాఖలోని మానసిక వైద్యశాల, వెస్ట్ గోదావరిలోని చాగల్లు పీహెచ్సీ, తూర్పుగోదావరి జిల్లాలోని రాజానగరం ఉప ఆరోగ్య కేంద్రం, తెనాలి జిల్లా ఆసుపత్రి, పార్వతీపురం జిల్లా ఆసుపత్రి, విశాఖలోని విక్టోరియా ఆసుపత్రి, ఇతర చోట్ల అంకుర సంస్థలు తమ ఆవిష్కరణలను ప్రదర్శించాయి.

**ఏఐ ఆవిష్కరణల ఫలితాలు అందరికీ తెలిపేందుకు వీలుగా..!** ఈ ఆవిష్కరణల ద్వారా వచ్చిన ప్రయోజనాల గురించి అమరావతిలో త్వరలో జరిగే సదస్సు ద్వారా వైద్య ఆరోగ్య శాఖలో ప్రతి డిపార్టుమెంటు వారికి వివరించనున్నారు. అన్ని జిల్లాల నుంచి ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్లను పిలిపించబోతున్నారు. వైద్య విద్యార్థులు, బోధకులు, ఇతర వర్గాల వారిని కూడా సదస్సుకు ఆహ్వానిస్తున్నారు. నేషనల్ హెల్త్ అథారిటీ, ఇ-హెల్త్ స్టారప్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్, ఐఐటీ కాన్పూర్, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలకు కూడా సదస్సుకు హాజరుకావాలని వైద్య ఆరోగ్య శాఖ ఆహ్వానాలు పంపబోతుశీది.



# ఘనంగా తక్షశిల హైస్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




వెల్దండ మండలంలోని తక్షశిల హైస్కూల్లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాలలో ప్రైమరీ విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించినట్టు ఆ పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు . పాఠశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు తమ విలువైన నాణ్యమైన సమయాన్ని పిల్ల కోసం కేటాయించాలని, నైతిక విలువలు చిన్నప్పటి నుంచే బోధించాలని ఈ బాధ్యత ఉపాధ్యాయుల పైన తల్లిదండ్రుల పైన ఎంతో ఉందని సూచిస్తూ పిల్లలు సైంటిఫిక్ అప్రోచ్ పెంపొందించుకోవాలని ఆయన తెలియజేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులనుతో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం డైరెక్టర్లు శేఖర్, జంగయ్య మరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆపన్న హస్తం అందిస్తూ సంజీవుడుగా నిలుస్తున్న మార్కెట్ చైర్మన్.




**కేసముద్రం, ఏప్రిల్ 23(నంది పత్రిక):** ఎవరికైనా, ఎక్కడైనా సరే సమస్య వస్తే చాలు నేనున్నానంటూ ముందుండే కేసముద్రం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంట సంజీవ రెడ్డి కల్వల గ్రామానికి చెందిన కందిపాటి వెంకన్న గత వారం రోజుల నుండి జ్వరంతో హాస్పిటల్ వెళ్ళగా డాక్టర్లు టెస్ట్ చేసి తనకు గులియన్ బరాసిస్ సింగ్రోమ్ ఉందని గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని స్వయంగా తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ ఆర్ఎంఓకి ఫోన్ చేసి జాయినింగ్ చేయించారు. ట్రీట్మెంట్ కి వారి దగ్గర డబ్బులు లేనందున మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ సహాయంతో రూ.2.50 లక్షల ఎల్ఓసి ఇప్పించి ఒక ప్రాణాన్ని నిలిపిన నిజమైన ప్రజా నాయకుడు, పేదల పాలిట సంజీవుడులిగా" అయ్యాడు...

# టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలి

**కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు**

**కేసముద్రం, ఏప్రిల్ 23(నంది పత్రిక):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30 న ఉదయం 10 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్ లో జరుగనున్న రాష్ట్ర విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు. గురువారం కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు గోడపత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ఈ సదస్సులో ప్రస్తుత విద్యా పరిస్థితులుభవిష్యత్ దిశ అనే అంశంపై డా.జె.గోవింద్ నికోలస్ ఐఏఎస్, జాతీయ విద్యా విధానంసమాజంపై ప్రభావం అనే అంశంపై ప్రొ.ఎం.కోదండరాం, బడ్జెట్, నిధుల కేటాయింపుప్రభుత్వ బాధ్యత అనే అంశంపై ప్రొ.జి.హరగోపాల్, తెలంగాణలో అమలవుతున్న విద్యా విధానాలువాస్తవ పరిస్థితులు అనే అంశంపై ప్రొ.చింతకంది కాశీం, విద్యార్థుల హక్కులుప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అనే అంశంపై కె.శ్రీనివాస్ లు విశ్లేషణాత్మక అవగాహనను కల్పిస్తారని వివరించారు. అంతేకాకుండా ప్రధాన సమస్యలైన ప్రభుత్వ పాఠశాలల మూసివేత, విలీనాలు, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీలో ఆలస్యం, విద్యా రంగానికి తక్కువ బడ్జెట్ కేటాయింపు, ప్రైవేటీకరణ వల్ల ప్రభుత్వ విద్యపై ప్రభావం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా నాణ్యత తగ్గడం, విద్యార్థుల హాజరు తగ్గిపోవడం మొదలగు అంశాలపై చర్చిస్తారని వివరించారు. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై సమకాలీన అంశాలపై, వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవడంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య, మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు, రమేష్, శ్రీనివాస్, సౌరం సుధాకర్, శిరీష, నాగమణి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో చలివేంద్రాల ఏర్పాటు.



**కేసముద్రం, ఏప్రిల్ 23(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వేసవిలో ప్రయాణికుల దాహం తీర్చడం కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాలను కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అల్లం రమ నాగేశ్వర్ రావు, కేసముద్రం సిఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పొట్టి శ్రీరాములు సెంటర్, పూలే సెంటర్, కేసముద్రం విలేజ్ ఎన్టీఆర్ సెంటర్, అంబేద్కర్ సెంటర్ వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. తీవ్ర ఎండ సమయంలో ప్రజలు తమ దాహార్తిని తీర్చుకునేందుకు చలివేంద్రం కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, వార్డ్ కౌన్సిలర్స్ దారావత్ కిషోర్, వేముల భారతి, కనుకుల సుభద్ర రాంబాబు, వల్లందాస్ ఉమ రవి, బానోత్ విజయ భద్రు, నాయకులు బండారు దయాకర్, నీలం దుర్గేష్, నెహ్రు రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎండి ఆయాబ్ ఖాన్, సంకపల్లి నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్లు రడం వెంకన్న, బట్టు శ్రీను, అల్లం గణేష్, గ్రామ అధ్యక్షులు కొండా సురేష్, పోలపల్లి వెంకట్ రెడ్డి, రడం శ్రీను, బండి సుజాత ప్రభాకర్, రఫీ, రషీద్ ఖాన్, ముజ్జు షేక్, శ్రీరామ్ కిరణ్, ఎలేందర్, తుంపిల్ల వెంకన్న, నయీమ్, సుందర్ వెంకన్న, గౌష్ పాషా తదితరులు పాల్గొన్నారు.






# అమరావతి రైతులకు చంద్రబాబు సర్కారు గుడ్ న్యూస్

అమరావతి రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త అందించింది. వారి జీవనోపాధికి భరోసా కల్పిస్తూ వార్షిక కౌలును గణనీయంగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. మెట్ట భూములకు ఎకరాకు ఇచ్చే కౌలును రూ.40 వేలకు, జరీబు భూములకు రూ.60 వేలకు పెంచింది. అంతేకాకుండా, రాబోయే పదేళ్లపాటు ప్రతీ ఏటా మెట్ట భూములకు రూ.3 వేలు, జరీబు భూములకు రూ.5 వేల చొప్పున కౌలు పెంచేందుకు కూడా ఆమోదం తెలిపింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 60వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం రాజధాని రైతులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**అభివృద్ధి పనులకు రూ.4,500 కోట్లకు పైగా ఆమోదం**

ఈ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించేందుకు, కొత్త పనులకు శ్రీకారం చుట్టేందుకు వేల కోట్ల రూపాయల విలువైన ప్రతిపాదనలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదముద్ర వేసింది. ఇందులో భాగంగా, అమరావతి క్వాంటం వ్యాలీలో ట్విన్ టవర్ల నిర్మాణం కోసం రూ.1208.41 కోట్లకు పాలనానుమతి ఇచ్చారు. సచివాలయం, జీఏడీ, హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో అత్యంత కీలకమైన ఫాసేడ్, గ్లేజింగ్, క్లాడింగ్ పనుల కోసం రూ.2540 కోట్లు, ఏపీ శాసనసభ భవనంలో వివిధ సివిల్ పనుల కోసం రూ.798 కోట్ల వ్యయానికి అథారిటీ ఆమోదం తెలిపింది. వీటితో పాటు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ (ఎల్పీఎస్) జోన్ 11లో రోడ్లు, డ్రైన్లు, నీటి సరఫరా వంటి మౌలిక వసతుల పనులకు, రాజధానిలో 220 కేవీ విద్యుత్ లైన్ల రీరూటింగ్ పనులకు కూడా అనుమతులు మంజూరు చేశారు.

**ఆదాయాన్ని ఆర్జించే నగరంగా అమరావతి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగానే కాకుండా, రాష్ట్రానికి ఆదాయాన్ని ఆర్జించి పెట్టే రెవెన్యూ ఎర్నింగ్ సిటీగా అభివృద్ధి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాజధానిలో చేపట్టే ప్రతి నిర్మాణం తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉండాలని, అదే సమయంలో ప్రపంచస్థాయి ఐకానిక్ డిజైన్లతో అద్భుతమైన అనుభూతిని కలిగించాలని సూచించారు. అమరావతిని హరిత, నీలి నగరంగా (గ్రీన్ అండ్ బ్లూ సిటీ), నివాసయోగ్యమైన నగరంగా (లివబుల్ సిటీ) తీర్చిదిద్దుతున్నామని పునరుద్ఘాటించారు. విజయవాడను అమరావతితో అనుసంధానించేలా కృష్ణా నదిపై నిర్మించే బ్రిడ్జిని ఒక ఐకానిక్ సింబల్గా నిర్మించాలని ఆదేశించారు.

**ఆర్థిక, విద్యా కేంద్రంగా ప్రణాళికలు** అమరావతిని రాష్ట్రానికి ఒక గ్రోత్ ఇంజన్గా మార్చాలని, పెట్టుబడులకు, ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా తీర్చిదిద్దాలని సీఎం ఆకాంక్షించారు. ఇందులో భాగంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు స్థలాలు కేటాయించాలని, హైరైజ్, ఐకానిక్ భవనాల నిర్మాణానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. నీరు, విద్యుత్, గ్యాస్తో పాటు డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థను కూడా డక్ట్ల ద్వారా సరఫరా చేసే ఆధునిక మౌలిక వసతులపై దృష్టి పెట్టాలన్నారు. రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఇదే సమావేశంలో సెబీ, స్వామినారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్, డీఏవీ పాఠశాల, అగ్నిమాపక శాఖ, ఆప్కాబ్ వంటి పలు సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సులకు అథారిటీ ఆమోదం తెలిపింది.

**2027 నుంచి బిట్స్ పిలానీ అడ్మిషన్లు** అంతకుముందు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థ బిట్స్ పిలానీ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై అమరావతి క్యాంపస్ నిర్మాణ పురోగతిని వివరించారు. రూ.250 కోట్ల వ్యయంతో మూడు దశల్లో క్యాంపస్ నిర్మిస్తున్నామని, 2027 విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ క్యాంపస్లో క్వాంటం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విభాగాలను ఏర్పాటు చేస్తున్నట్లు, మొత్తం 10 వేల మంది విద్యార్థులకు విద్యనందించేలా నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, క్వాంటం టెక్నాలజీ రంగంలో స్టార్టప్లను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిణామాలతో అమరావతి నిర్మాణం తిరిగి పట్టాలెక్కిందని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని స్పష్టమవుతోంది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com